# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, మే 31, 2025 | సంపుటి - 20 | సంచిక 141 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## 370 ఆర్టికల్ రద్దు సమర్థనీయం



**ఆ ప్రాంత ఇప్పుడు దేశంలో మమేకం అయ్యింది**

**అక్కడ ప్రజాప్రభుత్వ పాలన సాగుతోంది**

**కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్**

2

న్యూఢిల్లీ : జమ్మూ కశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ సల్మాన్ ఖుర్షీద్ స్వాగతించారు. ఆర్టికల్ 370 జమ్మూ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తుందన్నారు. తద్వారా దేశంలోనే ఆ రాష్ట్రం ఉన్నా.. మిగిలిన ప్రాంతాలతో వేరుగా ఉన్నట్లు- ఒక భావన అయితే తమకు ఉండేదన్నారు. కానీ ఈ ఆర్టికల్ రద్దుతో ఆ భావన తమలో పూర్తిగా పోయిందని తెలిపారు. ఈ ఆర్టికల్ రద్దు అనంతరం ఆ రాష్ట్ర ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చిందన్నారు. ఆ క్రమంలో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 65 శాతం మేర

## కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ

కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం

కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ

ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు



హైదరాబాద్ : కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి.

మిగతా 2లో

## నేవీ రంగంలోకి దిగివుంటే
# పాక్ ముక్కలయ్యేది

**నేవీ మౌనంగా ఉంటూనే శతృవుకు దడ పుట్టించింది**

**ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నుంచి పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ వార్నింగ్**

న్యూఢిల్లీ : పాకిస్థాన్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌తో యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కనుక రంగలోకి దిగి ఉంటే.. పాకిస్థాన్ నాలుగు ముక్కలై ఉండేదని అన్నారు. యుద్ధం సమయంలో భారత నేవీ మౌనంగా ఉంటూనే.. శత్రువుల గుండెల్లో దడ పుట్టించిందని అన్నారు. మిగతా 2లో





## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం

**మరో పదేళ్లయినా కోలుకోకుండా దెబ్బతీసాం**

**భద్రతా దళాలకు అమిత్ షా ప్రశంసలు**

శ్రీనగర్ : పాక్‌పై ప్రతీకార దాడిలో భరాత దళాల సామర్థ్యం అభినందనీయమని, మన సత్తా ఏమిటో చాటాని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భారత్‌పై దాడిచేస్తే ధీటుగా సమాధానం ఇస్తామన్న ప్రధాని మోడీ ప్రకటన మేరకు పాక్‌కుమన దెబ్బను చూపామని అన్నారు. పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాలపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. 2లో

## బ్రహ్మోస్‌తో పాక్‌కు
# నిద్రలేని రాత్రులు

**వందల మైళ్లు చొరబడి ఉగ్రస్థావరాలపై దాడి**

**స్వదేశీ తయారీ ఆయుధాలతోనే బుద్ధి చెప్పాం**

**మన సాయుధ సంపత్తి సత్తాను గుర్తించిన ప్రపంచం**

**ఆపరేషన్ సిందూర్ ముగియలేదు**

**కాన్పూర్ సభలో ప్రధాని మోడీ ప్రసంగం**






కాన్పూర్ : ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ శక్తికి యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణులు మన దేశ శత్రువులకు నిద్ర లేకుండా చేశాయని ప్రధాని మోడీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ త్రివిధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సోదరీమణుల కోపాన్ని ప్రపంచమంతా చూసిందని తెలిపారు. పాకిస్థాన్ లోపల.. వందల మైళ్ల లోపల.. వారి ఇళ్లల్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినట్లు- తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ 2లో

## తెలంగాణ రాష్ట్ర సాధనలో
# టీజేఎఫ్ పాత్ర కీలకం



## టీజేఎఫ్ ఏర్పడి నేటికి 25 ఏళ్లు

**నేడు నెక్లెస్ రోడ్డులోని జలవిహార్‌లో ఘనంగా రజతోత్సవ సంబురాలు**

**టీజేఎఫ్ రజతోత్సవ సభలో పాల్గొననున్న తెలంగాణ ఉద్యమకారులు మేధావులు కవులు కళాకారులు**






తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో, తెలంగాణ జర్నలిస్టులు రాష్ట్ర సాధన ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తూ, అల్లం నారాయణ గారి సారథ్యంలో తెలంగాణ ఉద్యమ శక్తులను సమన్వయం చేస్తూ, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం (టీజేఎఫ్)ఆవిర్భావించి మే 31 నాటికి 25 సంవత్సరాలు. ఈ నేపథ్యంలో టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలు మే 31న ప్రారంభమై ఏడాది కాలం పాటు కొనసాగనున్నాయి.అందులో భాగంగా ప్రారంభోత్సవ వేడుకలను నక్లెస్ రోడ్లోని జలవిహార్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం దాకా నిర్వహించడం జరుగుతున్నది.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి నాటి ఉద్యమ జనరలిస్టులు టీజేఎఫ్ టియు డబ్ల్యూ జే నాయకులు జర్నలిస్టు మిత్రులు హాజరుకానున్నారు.




తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్

హైదరాబాద్, (క్రైమ్ న్యూస్) : టిజెఎఫ్ కన్వీనర్ అల్లం నారాయణ అధ్యక్షతన జరిగే ప్రారంభ సభలో నాటి ఉద్యమంలో పాల్గొన్న అన్ని తెలంగాణ ప్రజా సంఘాలు ఉద్యమ శక్తులు వివిధ మేధావి వర్గాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమ సారథిగా కేసీఆర్ ముందుకు వచ్చి టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసిన మూడు నెలల కాలంలోనే తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని ప్రజల ఆకాంక్షను ప్రపంచానికి తెలియజేయాలనే లక్ష్యంతో ఉద్యమానికి అండగా నిలిచేందుకు తెలంగాణ జర్నలిస్టు భూమిపుత్రులు ఏర్పాటు చేసుకున్న జర్నలిస్టు వేదిక టీజేఎఫ్. నాటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, పార్టీలను ఉద్యమ శక్తులను మేధావులను కవులు కళాకారులను రచయితలను ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ సమాచారాన్ని చేరవేస్తూ కీలకపాత్ర పోషించింది టీజేఎఫ్. ఉద్యమాన్ని నీరుగార్చాలని ఉమ్మడి రాష్ట్ర పాలకుల కుట్రలను తిప్పికొడుతూ ఉద్యమ ఐక్య సంఘటనను నిరంతరం పట్టు సడలకుండా అప్రమత్తం చేస్తూ తన వంతు చారిత్రక పాత్రను టీజెఎఫ్ పోషించింది. గల్లీ నుంచి ఢిల్లీ దాకా తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని ప్రజల ఆకాంక్షను వినిపిస్తూ సాగిన తెలంగాణ జర్నలిస్టుల పోరాటం దేశ చరిత్రలోనే గొప్పది.మొక్కవోని పోరాటంతో పట్టుదలతో ప్రాణ త్యాగాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది తెలంగాణ సమాజం.తెలంగాణ ప్రజా పోరాటానికి తలవగ్గిన నాటి భారత ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితులలో తెలంగాణను రాష్ట్రంగా ప్రకటించింది. పదేళ్లపాటు హైదరాబాదు ఉమ్మడి రాజధాని అనే నిబంధన మరికొన్ని చిక్కులతో ఆంధ్రతో అంటుపెట్టి పాస్ చేసిన రాష్ట్ర విభజన బిల్లు కొంత అసంతృప్తిని మిగిలిచింది. తెలంగాణ ఉద్యమాన్ని తొక్కిపటాలని చూసిన నాటి చంద్రబాబు నాయుడు సహా తెలంగాణ వ్యతిరేక శక్తులు అవకాశం కోసం అంటిపెట్టుకొని ఉంటూనే ఉన్నాయి.

మిగతా 2లో



2

## గత చిత్రలకూ గద్దర్ అవార్డులు

**2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాల ఎంపిక**

తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ అవార్డులపై ప్రముఖ సినీనటుడు, జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్ వివరాలు వెల్లడించారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రకటించారు. ఏడాదికి మూడు చిత్రాల చొప్పున ఉత్తమ సినిమాలకు అవార్డులను వెల్లడించారు.



2

## ఉగ్రవాదులు మరణిస్తే సంతాపమా?

**కొలంబియా తీరుపై శశిథరూర్ అసహనం**

**పాక్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎండగట్టిన థరూర్ బృందం**

న్యూఢిల్లీ : ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయినవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని భారత ప్రతినిధి శశిథరూర్ వ్యాఖ్యానించారు. సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు, భారత్ తీసుకున్న చర్యలను కొలంబియా అధికారులకు వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ స్పష్టం చేశారు.

# 370 ఆర్టికల్ రద్దు సమర్ధనీయం

పోలింగ్ నమోదయిందని గుర్తు చేశారు. దీంతో రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ఏర్పా-టైందని వివరించారు. ఇండినేషియాలో పర్యటనలో భాగంగా అక్కడి మేథావులు, విద్యా సంస్థల ప్రతినిధులతో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందనే స్పష్టమైన సాక్ష్యాలను భారత్ సంపాదించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ చర్యలను ప్రపంచానికి చాటాలని భారత్ భావించింది. అందుకోసం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 7 బృందాలను కేంద్రం ఏర్పాటు- చేసింది. ఈ ఏడు బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తూ.. ఆ యా దేశాల వేదికగా ఉగ్రవాదంపై పాక్ అనుసరిస్తున్న వైఖరిని ఎండగడుతున్నాయి. ఆ క్రమంలో జేడీ యూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా నేతృత్వంలో ఓ ఎంపీల బృందం ఇండోనేషియా, మలేషియా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్‌లో పర్యటిస్తుంది. ఈ బృందంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ సల్మాన్ ఖుర్షీద్ సభ్యుడిగా ఉన్నారు. 2019, ఆగస్టులో జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. అయితే గతేడాది ఆగస్టులో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కట్టి బరిలో నిలిచిన నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆ రాష్ట్ర ఓటరు పట్టం కట్టాడు. దీంతో నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో ఈ ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలంటూ ఒమర్ ప్రభుత్వం తీర్మానం చేసింది. ఈ తీర్మానంపై బీజేపీ మండిపడింది. మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ ఇప్పటికే బీజేపీకి అనుకూలంగా వ్యాఖ్యలు చేయడమే కాకుండా.. ఆ పార్టీ ఎంపీలతో కలిసి సెల్ఫీలు దిగుతున్నారంటూ పార్టీ అధిష్టానం కాస్తా గుర్రుగా ఉంది. అలాంటి వేళ.. కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో ఎంపీ సైతం ఆర్టికల్ 370 రద్దును స్వాగతించడం పట్ల ఆ పార్టీ అధిష్టానం ఆయనపై ఎలా వ్యవహరిస్తుందోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# గత చిత్రలకూ గద్దర్ అవార్డులు

2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు- సినీ రంగానికి సేవలు అందించిన వారికి ఆరు ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు- తెలిపారు. ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు. 2014 సంవత్సరానికి ప్రథమ ఉత్తమ చిత్రం: రన్ రాజా రన్, రెండో ఉత్తమ చిత్రం: పాఠశాల, మూడో ఉత్తమ చిత్రం : అల్లుడు శీనునఉ ఎంపిక చేశారు. 2015లో ప్రథమ ఉత్తమ చిత్రం: రుద్రమదేవి,రెండో ఉత్తమ చిత్రం: కంచె,మూడో ఉత్తమ చిత్రం: శ్రీమంతుడు, ఎంపికయ్యింది. 2016లో ప్రథమ ఉత్తమ చిత్రం: శతమానం భవతి,రెండో ఉత్తమ చిత్రం: పెళ్ళి చూపులు, మూడో ఉత్తమ చిత్రం: జనతా గ్యారేజ్ ఎంపికయ్యాయి. 2017లో ప్రథమ ఉత్తమ చిత్రం: బాహుబలి 2,రెండో ఉత్తమ చిత్రం: ఫిదా,మూడో ఉత్తమ చిత్రం: ఘాజీ ఎంపికయ్యాయి. 2018లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహానటి రెండో ఉత్తమ చిత్రం: రంగస్థలం, మూడో ఉత్తమ చిత్రం: కేరాఫ్ కంచరపాలెం ఎంపికయ్యాయి. 2019లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహర్షి, రెండో ఉత్తమ చిత్రం: జెర్సీ, మూడో ఉత్తమ చిత్రం: మల్లేశం ఎంపికయ్యాయి. 2020లో ప్రథమ ఉత్తమ చిత్రం: అల వైకుంఠపురములో..రెండో ఉత్తమ చిత్రం: కలర్ ఫోటో.. మూడో ఉత్తమ చిత్రం: మిడిల్ క్లాస్ మెలోడీస్‌ను ఎంపిక చేశారు. 2021లో ప్రథమ ఉత్తమ చిత్రం: ఆర్ఆర్ఆర్, రెండో ఉత్తమ చిత్రం: అఖండ, మూడో ఉత్తమ చిత్రం: ఉప్పెనలను ఎంపిక చేశారు. 2022లో ప్రథమ ఉత్తమ చిత్రం: సీతారామం, రెండో ఉత్తమ చిత్రం: కార్తికేయ 2,మూడో ఉత్తమ చిత్రం: మేజర్.. ఎంపికయ్యాయి. 2023లో ప్రథమ ఉత్తమ చిత్రం: బలగం ,రెండో ఉత్తమ చిత్రం: హనుమాన్.,మూడో ఉత్తమ చిత్రం: భగవంత్ కేసరి ఎంపికయ్యాయి. ఆరు ప్రత్యేక అవార్డులివే.. ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు: నందమూరి బాలకృష్ణ.. పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు: మణిరత్నం.. బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు: సుకుమార్.. నాగిరెడ్డి – చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణచంద్రరావు.. కాంతారావు ఫిల్మ్ అవార్డు: విజయ్ దేవరకొండ.. రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు: యండమూరి వీరేంద్రనాథ్

# ఉగ్రచర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని వాగ్దానం చేసా

## వాగ్దానాన్ని నెరవేర్చాక మళ్లీ ఇక్కడకు వచ్చా

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్ పీచమణిచాం

## బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ

పట్నా .: పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నేరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. భారత్ మహిళల సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్ చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణగా ఉందని ఉగ్రవాదులు భావిస్తున్నారని, వారికి సైతం భారత్ దెబ్బ ఎలా ఉంటు-ందో రుచి చూపించామని ఎద్దేవా చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన కరకట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే.. దానికి కట్టుబడి ఉంటారన్నారు. అదే విధానాన్ని తామూ అనుసరిస్తున్నట్లు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీన బిహార్‌లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రకటించారు. నాడు ఇచ్చిన మాటకు కట్టు-బడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. అంతేకాదు.. పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇది నయా భారత్ శక్తి అంటూ ఆయన అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు భారత్ శక్తి బాగా అర్థమైందన్నారు. అయితే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరు ఆగలేదని స్పష్టం చేశారు. మరోసారి ఈ తరహా దాడి జరిగితే మాత్రం పాము తలను నాశనం చేస్తామని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌ను ప్రధాని మోదీ పరోక్షంగా హెచ్చరించారు. మరికొన్ని నెలల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఇవే ఎన్నికల్లో జేడీయూ 45 స్థానాలకు కైవసం చేసుకుంది. మిత్ర ధర్మంలో భాగంగా సీఎం పదవి నితీశ్ కుమార్ చేపట్టారు. అదీకాక.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 29 స్థానాలను ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలుచుకున్న విషయం విదితమే.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో టీజేఎఫ్ పాత్ర కీలకం

ఉమ్మడి రాజధాని పేరుతో హైదరాబాద్ గడ్డమీద తిష్ట వేసి వచ్చిన తెలంగాణను తెర్లు చేయాలని కుట్రలను అప్పటికే మొదలైనయి.ఈ విషయాన్ని తెలంగాణ జర్నలిస్టుల ఫోరం వాచ్ డాగ్ లాగ పసిగట్టింది. ఈనగాసి నక్కల పాలు అయ్యే ప్రమాదం నుంచి తెలంగాణను రక్షించుకోవాలనే ఉద్దేశంతో, భారత ప్రభుత్వం విధించిన ఉమ్మడి రాజధాని నిబంధన పోయి తెలంగాణ స్వయం పాలన నిలదొక్కుకునే దాకా, తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఏర్పాటైన పదేళ్లపాటు అండగా నిలవాలని విధానపరమైన నిర్ణయం నాటి టీజేఎఫ్ తీసుకున్నది.60 ఏళ్ల తెలంగాణ ప్రజల త్యాగాలు ఆకాంక్షలను వాస్తవ రూపంగా ముందుకు వచ్చిన స్వరాష్ట్ర పాలన బాలారిష్టాలు దాటి పాలనాపరమైన రాజకీయపరమైన స్థిరత్వం సిద్ధించేదాకా కంటికి రెప్పలా కాపాడుకునే గురుతర బాధ్యతను తీసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం స్వరాష్ట్రంలో టీయూడబ్ల్యూజే యూనియన్ ఏర్పాటు చేసుకుంది.తద్వారా 10 సంవత్సరాల పాటు కొనసాగిన స్వయంపాలనలో భాగస్వామ్యమై తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమాన్ని వారి అభివృద్ధిని దేశంలో మరే రాష్ట్రంలో చేపట్టిన విధంగా ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకుపోయిన ఘనత టీజేఎఫ్ టి యు డబ్ల్యూ జే ది. నాటి టీజేఎఫ్ కన్వీనర్ గా టియుడబ్ల్యూజే అధ్యక్షులుగా ఉన్న అల్లం నారాయణ ప్రెస్ అకాడమీ చైర్మన్గా బాధ్యతలు చేపట్టి తెలంగాణ జర్నలిస్టుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు. భారతదేశ జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి చరిత్రలోనే ఎన్నడు చోటుచేసుకుని అనేక పథకాలను జర్నలిస్టుల కోసం అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నాటి పదేళ్ల తెలంగాణ నూతన ప్రభుత్వం.కాగా..పదేళ్ల పాటు సాగిన తెలంగాణ నూతన స్వయంపాలన, తెలంగాణకు పాలనాపరమైన స్థిరత్వాన్ని తీసుకురావడం దేశంలోనే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్ర నిలబెట్టడం గొప్ప విషయం.ఈ నేపథ్యంలో పదేళ్ల పాటు చారిత్రక పాత్రను పోషించిన అనంతరం తిరిగి జర్నలిస్టులు గా ప్రజల తరఫున పనిచేసేందుకు తన కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నది టియుడబ్ల్యూజే టిజేఎఫ్ సంఘం. అదే సందర్భంలో... నాడు తెలంగాణ జర్నలిస్టులతో భుజం భుజం కలిపి ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకా రునికి రజతోత్సవ వేల అభినందనలు తెలుపుతున్నాం .మే 31 నాడు జరిగే టీజేఎఫ్ సభలో నాటి ఉద్యమకారు లందరూ పాల్గొని ప్రసంగాలను వినిపించనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టులుగా భవిష్యత్ కార్యాచరణ ఏ విధంగా ఉండాలనే అంశం మీద రాష్ట్ర కార్యవర్గం చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుంది.

# ఉగ్రవాదులు మరణిస్తే సంతాపమా?

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులో శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాకు వెళ్లింది. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద దాడుల బాధితులపై సానుభూతి వ్యక్తపరచకుండా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడం మమ్మల్ని నిరాశ పరిచింది. మా ఆత్మరక్షణ హక్కును మాత్రమే మేము వినియోగిం చుకున్నాం. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులను గురించి కొలంబియా అధికారులతో వివరంగా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ దేశం కూడా అనేక ఉగ్రదాడులను చూసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించింది. పాకిస్థాన్ తన సైనిక పరికరాలను వారి రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి కోసం వినియోగిస్తోంది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే మా విధానాలు ఉంటాయఅని థరూర్ పేర్కొన్నారు. పహల్గాం దాడి వెనక పాక్ ప్రాయోజిత ఉగ్రవాదం ఉందనడానికి భారత్ వద్ద కచ్చితమైన ఆధారాలున్నాయని థరూర్ వెల్లడించారు. ఈసందర్భంగా పాక్‌లోని మొత్తం రక్షణ పరికరాల్లో 81శాతం చైనా నుంచి అందుతున్నవేనని తెలిపారు. పాక్ తన సైనిక పరికరాలను రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి చేసేందుకు వినియోగిస్తోందని మండిపడ్డారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే భారత్ విధానాలు ఉంటాయని ఈ సందర్భంగా శశిథరూర్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాము అంతర్జాతీయ వేదికలపై కూడా ప్రస్తావించనున్నట్లు- థరూర్ వెల్లడించారు. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై తాము జరుపుతున్న పోరు గురించి ప్రపంచ దేశాలకు వివరించేందుకు భారత్ మొత్తం ఏడు అఖిలపక్ష దౌత్య బృందాలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత పార్లమెంట్ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా థరూర్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కొలంబియా ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం

అలాగే కాశ్మీర్‌లో చేపట్టిన అభివృద్ధి కొనసాగుతుందన్నారు. దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.ఉగ్రదాడులతో ఆపాలనుకుంటే కఠినంగా జవాబిస్తామని హెచ్చరించారు.ఇటీవల చేపట్టిన సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంతకాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటు-వంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీ-వల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటు-ంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్- పాక్ అంశపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్-పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు

గజగజలాడిందని.. దెబ్బతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను గడగడలాడించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాన్పుర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేథీలోని ఏకే203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడులపై భారత్ ఎప్పుడూ తీవ్రంగా స్పందిస్తుందని.. సైన్యం సమయం, ప్రణాళికలు వేసుకుని దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక అణు బెదిరింపులకు భారత్ ఎప్పుడూ భయపడదని తెలిపారు. స్వచ్ఛమైన కాన్పూర్ శైలిలో చెప్పాలంటే.. శత్రువు ఎక్కడున్నా వాళ్ల అంతు చూస్తామని మోదీ హెచ్చరించారు. కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆయుధాలనే ఆపరేషన్ సిందూర్‌లో ఉపయోగించినట్లు- చెప్పారు. ప్రపంచమంతా మేక్ ఇన్ ఇండియా శక్తిని.. మన దేశీ ఆయుధాలను చూసిందన్నారు. ఇక మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు భూభాగంలోకి ప్రవేశించి లక్ష్యాలను గుర్తించి విధ్వంసం సృష్టించిందని వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద కంపెనీలన్నీ



ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నాయని.. అమేథీకి సమీపంలోనే ఏకే-203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. బ్రహ్మోస్ కొత్త చిరునామా ఉత్తరప్రదేశేనని మోడీ ప్రకటించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలు నిలిపేసింది. వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ సరిహద్దు నిలిపేసింది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నేవీ రంగంలోకి దిగివుంటే పాక్ ముక్కలయ్యేది

ఆపరేషన్ సిందూర్ సందర్భంగా నేవీ పాత్రను ఆయన కొనియాడారు. రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సందర్శించారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నిలబడి పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ' 1971లో భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కూడా యుద్ధంలో పాల్గొంది. భారత నేవీ దెబ్బకు పాక్ రెండుగా చీలిపోయింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత నేవీ రంగంలోకి దిగి ఉంటే.. ఈసారి పాక్ నాలుగు ముక్కలు అయ్యేది. ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ మౌనంగా తన పని చేసుకుపోయింది. ప్రతీ భారతీయుడ్ని ఆశ్చర్యపరిచింది. మౌనంగా ఉంటూనే .. పాక్ ఆర్మీని ఓడించటంలో విజయవంతం అయింది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ పాక్ టెర్రర్ బేస్‌లను ధ్వంసం చేసింది. అప్పుడు భారత నేవీ బలగాలు ఎంతో దూకుడుగా అరేబియా మహా సముద్రంలో మోహరించాయి. పాక్ నేవీ.. నీటి సరిహద్దులు దాటి ఇటు-వైపు రావడానికి ధైర్యం చేయలేకపోయింది. పాకిస్థాన్ చాలా అదృష్టం చేసుకుంది. ఒకవేళ ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ రంగంలోకి దిగి ఉంటే పాక్ పరిస్థితి దారుణంగా ఉండేది. ఇప్పటి వరకూ జరిగిందంతా వామ్ అప్ మాత్రమే. ఈసారి పాకిస్థాన్ యుద్ధానికి దిగితే.. నేవీ కూడా రంగంలోకి దిగుతుంది. అప్పుడు పాక్ పరిస్థితి ఏమవుతుందో ఆ దేవుడికే తెలియాలని అన్నారు.

# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

## కమిషన్ ముందు చర్చించే అంశాలపై కెసిఆర్ చర్చలు

## హరీష్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కెసిఆర్

గజ్వేల్ : కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు- చేసిందని కేసీఆర్ ఆరోపణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన ప్రక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు. కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ-వల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకులతోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

# ఆపరేషన్ కగార్ దుర్మార్గం

## నంబల డెడ్ బాడీని ఇవ్వకపోవడం దారుణం

## బిజెపి ప్రభుత్వంపై మండిపడ్డ కవిత

మంచిర్యాల : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట దుశ్చర్యలకు పాల్పడుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. వారితో చర్చలు జరపకుండా మట్టుబెట్టే కార్యక్రమం చేపట్టిందని మండిపడ్డారు. శుక్రవారం మంచిర్యాలలో పర్యటించిన ఆమె మీడియాతో మాట్లాడారు. మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందితే కనీసం మానవత్వాన్ని చూపించకుండా, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా బీజేపీ సంస్కారాన్ని కోల్పోయిందని విమర్శించారు. కగార్‌ను ఆపాలని పదేపదే కోరినా స్పందించకుండా మారణకాండను కొనసాగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇటీవల నిర్వహించిన సరస్వతి పుష్కరాల్లో స్థానిక ఎంపీ గడ్డం వంశీని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. గతంలో యాదగిరిగుట్టలో కూడా రేవంత్ రెడ్డి కుటుంబాన్ని ఆసనాలలో కూర్చుండబెట్టి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కింది ఆసనాలలో కూర్చోబెట్టి అవమానించారని దుయ్యబట్టారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు మునీర్ కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు.

# కవిత పంచాయితీలో బిజెపిని ఎందుకు లాగుతారు

**బిఆర్ఎస్‌ను విలీనం చేసుకునే ఖర్మా మాకు పట్టలేదు**

**పదేళ్ల దోపిడీ చేసి...ఉద్యమకారులను అన్యాయం చేశారు**

**కాంగ్రెస్, టిడిపిలతో పొత్తు పెట్టుకున్నచరిత్ర వారిది**

**దమ్ముంటే కవిత మీడియా ముందు నిజాలు వెళ్లగక్కాలి**

**పాక్‌తో యుద్ధంపై రేవంత్ వ్యాఖ్యలు దుర్మార్గం**

**మీడియా సమావేశంలో బిజెపి ఎంపి రఘునందన్ రావు**



హైదరాబాద్ : కవిత తన పంచాయితీ విషయాన్ని తండ్రి, అన్న కెటిఆర్÷-లతో తేల్చుకోవాలని, మధ్యలో బిజెపిని ఎందుకు లాగుతోందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బిఆర్ఎస్ వస్తామన్నా కలుపుకోవడానికి సిద్దంగా బిజెపి లేదని స్పష్టం చేశారు. ఈముందని మిమ్ములను చేర్చుకుంటామని అన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు కూడా అందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. అలాగే భాజపా ఎదుగుదలను ఆపాలని కుట్రలు పన్నుతున్నారని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. చిట్‌చాట్‌లు ఎందుకు?.. ధైర్యముంటే ప్రెస్‌మీట్‌లు పెట్టండి. తప్పుడు వార్తలు రాయిస్తున్నారని చెప్పడం ఎందుకు? భారాసతో మా పార్టీ అధిష్ఠానం ఎప్పుడూ మాట్లాడలేదు. లేనిపోని పంచాయితీలు ఎందుకు?.. కుండబద్ధలు కొట్టినట్లు- చెప్పండి. చిట్‌చాట్‌ల పేరుతో మా పార్టీని వివాదంలోకి లాగొద్దని కవితకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి.. మమ్మల్ని లాగొద్దు. తెరాస గతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2004లో కాంగ్రెస్‌తో తెరాస పొత్తు పెట్టుకుంది. 2009లో మహా కూటమి పేరుతో పలు పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2014లో పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామన్నది ఎవరు? భారాసతో భాజపా ఎప్పుడైనా పొత్తు పెట్టుకుందా? రాష్ట్రంలో భాజపా బలం పుంజుకుంటోంది.. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోంది. పార్లమెంటు ఎన్నికల్లో భారాస ఒక్క సీటూ గెలవలేదు. ఆ పార్టీ చెల్లని రూపాయిగా మారిందని ప్రజలు భావిస్తున్నారు. భాజపా, భారాస ఒక్కటనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత చెల్లని రూపాయి అయ్యారు. పదేళ్ల పాలనలో అమరుడు శ్రీకాంత్‌చారి కుటుంబానికి ఏమీ దక్కలేదు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన 1200 మంది అమరులను పట్టించుకోలేదు. కేసీఆర్ కుటుంబం పదేళ్లు దోచుకుంది. హరీశ్‌రావు భాజపా కోవర్టు అయితే మంత్రివర్గం నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని అంటూ ప్రశ్నలు సంధించారు. భారాస బలహీనపడాలి అనుకునేవాళ్లే కవిత వెనక ఉన్నారు. ఆమె కొత్త పార్టీ పెడుతోందని నాకు సమాచార ముంది. భారాసకు అభ్యర్థులు లేక ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కోవర్టు పని చేసే వాళ్లు భాజపాలో ఉండరని రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌అంశంపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై రఘునందన్ రావు తీవ్రంగా స్పందించారు. యుద్ధం చేసే ధైర్యం, దమ్ము ఉంటేనే మాట్లాడాలని హితవు పలికారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. యుద్ధం అనేది మాటలతో మాట్లాడేది కాదు.. అది చేసేటోనికి తెలుస్తుంది. రేవంత్ రెడ్డిది నెత్తి కాదు, కత్తి కాదు.. అంటూ ఆయన వ్యాఖ్యానించారు. దేశం ఏం అనుకుంటుందో మోడీకి తెలుసు. మోడీ నాయకత్వం ఎలా ఉంటుందో భారత ప్రజలకు తెలుసునని వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను మోడీ నేతృత్వంలో భారత్‌కు కలిపే ధైర్యం బీజేపీకే ఉందని స్పష్టం చేశారు. ఇది రాజకీయ దురుద్దేశంతో మాట్లాడే విషయం కాదు.. మోడీ ప్రభుత్వం పీఓకేను భారత్‌లో కలపడం కచ్చితంగా చేస్తుంది. పాకిస్తాన్ త్వరలో రెండు ముక్కలు అవుతుంది. బలూచిస్తాన్ ఏర్పాటవుతుందని ఆయన అన్నారు. ఇక రాఫెల్‌పై అసత్య ఆరోపణలు చేయడం కాంగ్రెస్ నాయకుల అలవాటుగా మారింది. ఇప్పటివరకు ఒక్క రాఫెల్ కూడా కూలలేదు. అవాస్తవాలు చెబితే చట్టపరమైన చర్యలు తప్పవు. కేసులు పెట్టి బొక్కలేస్తాం అని రఘునందన్ హెచ్చరించారు. భారత్ సైన్యం వెనుక మేము ఉన్నామని, వారికి మద్దతుగా నిలబడతామని చెప్పేం దుకే తిరంగ ర్యాలీలు నిర్వహించినట్లు- ఆయన అన్నారు. రేవంత్, రాహుల్ లకు నిజంగా ధైర్యం ఉంటే ఒక బెటాలియన్‌కు నాయకత్వం వహించి వెళ్లాలని చెప్పండి. అలా పంపించడానికి మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అందుకు సైన్యంలో లేటరల్ ఎంట్రీ ఉంది. కానీ, నాయకులు దానికి అర్హతను చూపించాలి. రాజకీయ లబ్ధికోసం మాట్లాడడం మంచిది కాదని రఘునందన్ రావు అన్నారు.

# ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

**ప్రజల్లో దయ్యాల గురించి ఆసక్తి**

**బిఆర్ఎస్-బిజెపి బంధంపై కవితనే చెప్పారు**

**మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు**

హైదరాబాద : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారంగాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ- కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని అన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ- కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు(కేసీఆర్, కేటీ-ఆర్) దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా

**ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా**

**పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా**

**రేవంతక రాహుల్ విమర్శలు దేనికి సూచన**

**మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



న్యూఢిల్లీ : భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివొకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివొకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోడీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని.. జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తిరంగా ర్యాలీ రాజకీయ కార్యక్రమం కాదని అనేక సార్లు చెప్పామని గుర్తు చేశారు. 1971లో భారత సైన్యం లాహోర్ వరకు వెళ్లితే.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆర్మీని తిరిగి వెనక్కి పిలిపించారని ఆరోపించారు. అప్పట్లో 91 వేల మంది పాక్ సైనికులను భేషరతుగా విడుదల చేశారని అన్నారు. కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి? కవిత ఎందుకు జైలుకు పోయింది? వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి? అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా.. వాళ్ళ డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు.. తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని.. కవిత ఎపిసోడ్ పై ఎవరు.. ఏ పార్టీ స్పందించొద్దన్నారు.. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ.. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో? డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఆ కంపెనీలో వీరంతా డైరెక్టర్లు, వాళ్ల మధ్యలో ఆస్తుల కొట్లాట. లేక అధికార ఘర్షణలపై మేము ఎందుకు మాట్లాడాలి? తెలంగాణ ప్రజలకు సంబంధించి విషయం వస్తే తప్పకుండా మాట్లాడుతాం అని కిషన్ రెడ్డి అన్నారు.

# కాశ్మీర్ సమస్యను రగిల్చిందే కాంగ్రెస్

**75 ఏళ్లయినా రావణకాష్టంలా రగులుతోంది**

**ఆనాడే ఇందిర పివోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలే**

**రేవంత్ వ్యాఖ్యలు దారుణమన్న ఎంపి ఈటెల రాజేందర్**

హైదరాబద్,మే 30(ఆర్ఎన్ఎ): స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన ఇంకా కశ్మీర్ సమస్య అలాగే ఉంది అంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని ఎంపి ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. కశ్మీర్ కి స్వతంత్రపతిపత్తి ఇచ్చి వివాదానికి ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీ కాదా అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. ఆనాడు ఇందిర గాంధీ పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకొని ఉంటే ఈనాడు భారత్ దేశానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేదా అని నిలదీశారు. 370 ఆర్టికల్ ను రద్దుచేసి కశ్మీర్‌ని భారత దేశంలో అంతర్భాగం చేసిన ధీరుడు నరేంద్ర మోడీ అని.. మోడీ మీద విమర్శలు చేయడం సూర్యుని మీద ఉమ్మివేయడమనని తెలిపారు. ప్రపంచంలోనే నరేంద్ర మోడీ పెద్దన్న పాత్రను పోషిస్తున్నారని.. రష్యా ఉక్రెయిన్ యుద్ధం కూడా ఆగాలని కోరుకున్న వ్యక్తి మోడీ అని కొనియాడారు. సమస్య పరిష్కరించడం ముఖ్యమని.. దేశ భద్రత పట్ల కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని దుయ్యబట్టారు. ప్రాసకోసం, రాజకీయంకోసం మీరు మాట్లాడుతున్న మాటలు సైనికుల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. జైహింద్ పేరుతో సైనికుల కోసమని ర్యాలీ పెట్టి రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం అంటారు.. ఏం మాట్లాడుతున్నారో సోయి ఉండే మాట్లాడుతున్నారా అని మండిపడ్డారు. ఢిల్లీలో వెళ్లి మోడీని పొగుడుతారు.. గల్లీలో వచ్చి తిడతారని విమర్శించారు.. కేంద్ర ప్రభుత్వ చేస్తున్న పనులపై మీ మంత్రులు కొనియాడతారు.. మీరేమో తిడతారు.. ఇదేనా మీ నైజం? అని తీవ్రంగా మండిపడ్డారు. మల్కాజ్గిరి ప్రజలు అప్పట్లో గుండెల్లో పెట్టుకొని గెలిపించారని అంటున్నారు. అందుకేనా వారికి గుండె కోతను మిగుల్చుతున్నారు? అని ఎద్దేవ చేశారు. అందుకేనా హైడ్రాను తీసుకువచ్చి మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న ప్రజల ఉసురు పోసుకుంటున్నారని, గుండెల్లో పెట్టుకుని.. అభిమానించినందుకేనా ఆత్మహత్యలు చేసుకొనేలా చేస్తున్నారని నిలదీశారు. రక్తాన్ని చెమటగా మలచి గెలిపిస్తే వారి రక్తాన్నే కళ్ళు చూస్తున్నారన్నారు. ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని.. మీకు ఓట్లు వేసి గెలిపించినందుకా? ప్రజల కన్నీళ్లు చూసి సంతోషపడుతున్నారన్నారు.

# సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలే కీలకం

**ఎఇలో పెట్టుబడులకు వారు ముందుకు రావాలి**

**పివి దార్శనికతతోనే ఆర్థిక సంస్కరణల ఫలాలు**

**ఇంటర్‌నెట్‌తో మొదలు అనేక విప్లవాలు రాక**

**అమరావతిలో తొలి క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు**

**సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు కీలక ఉపన్యాసం**

న్యూఢిల్లీ : సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేమని.. సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయన్నారు. 1990లో ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని, దాన్ని ముందుగా అందుకున్న వాళ్లలో తానూ ఒకడినని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు జనాభా అనుకూలత ఉందన్న చంద్రబాబు.. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగ్గా ఉపయోగించుకోవాలన్నారు. దిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఏపీలో అభివృద్ధి, పెట్టబడుల అవకాశాలను వివరించారు. గతంలో ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు వరుసగా 7-8 ఏళ్లు సీఐఐ సదస్సులు నిర్వహించాం. మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చానని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాలు, సెన్సార్లు, ఐఓటీలు.. ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలే. నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నా.. చాలా మంది నాయకులను చూశాను. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ప్రధానిగా ఉన్నారు. మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం అన్నారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నాను.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. విశాఖలో టీసీఎస్ మొదలవుతోంది.. ఆర్సెల్లార్ మిట్టల్ పరిశ్రమ ప్రారంభం కాబోతోంది. విశాఖకు గూగుల్ రాబోతోంది. ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయని వివరించారు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ.. అన్నింటిలోనూ ఏపీ ముందు వరుసలో ఉంది. గ్రీన్ ఎనర్జీ కోసం ఎన్నో కంపెనీలు చాలా ఆసక్తిగా ఉన్నాయి. ఏడాదిలో రూ.5లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందుకున్నాం. ఈ ప్రాజెక్టుల ద్వారా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయి. మైనింగ్, టూరిజంలోనూ ఏపీలో మంచి అవకాశాలు ఉన్నాయని బాబు అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటవుతోంది. 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలన్నదే నా లక్ష్యం అన్నారు. దావోస్‌లో ఏటా పారిశ్రామికవేత్తల సదస్సు జరుగు తుందని, అక్కడికి వెళ్లొద్దని కొందరు తనకు సూచించారని చంద్రబాబు తెలిపారు. అక్కడ ప్రముఖులతో సంబంధాల దృష్ట్యా పేదలు ఓట్లు వేయరని చెప్పారని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రధాని కూడా దావోస్ వెళ్లలేదని పేర్కొన్నారు. 1995 నుంచి తాను మాత్రమే దావోస్‌కు తరచూ వెళ్తున్నానని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సంపద సృష్టి జరగాలని, అది పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమని ఉద్ఘాటించారు. సంపద సృష్టి ద్వారానే పేదల ఆదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు. ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ విధానాలపై ప్రసంగించారు. ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చని వెల్లడించారు. సరైన సమయంలో దేశానికి ప్రధానిగా నరేంద్రమోదీ ఉన్నారని ప్రశంసించారు. భారత్‌కు మోదీ నాయకత్వం ప్రధాన బలమని కొనియాడారు. చైనా ఆర్థిక వ్యవస్థ భారత్‌కు నాలుగున్నర రెట్లు-, అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థ ఏడు రెట్లు ఎక్కువని వివరించారు. సరైన పాలసీలు రూపొందిస్తే మన ప్రగతిని ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశానికి రానున్న పదేళ్లు అత్యంత కీలకమని అన్నారు. హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ-.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ- అని అభివర్ణించారు. ఐటీ- పరిశ్రమల వల్లే హైదరాబాద్‌కు లబ్ధి జరిగిందని స్పష్టం చేశారు. 2047 విజన్ లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోందని వివరించారు. సాంకేతిక విప్లవంలో చాలా మార్పులు వచ్చాయని, ఏపీలో 15 శాతం వృద్ధి రేటు- తన లక్ష్యమని వెల్లడించారు. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగా ఉపయోగించుకోవాలని.. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లదే నేడు కీలకపాత్ర అని వివరించారు. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# కరీంనగర్ నుంచే నాపై దాడి

**బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలు**

**కవిత వ్యాఖ్యలకు సమర్థన**

హైదరాబాద్ : బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. సొంత పార్టీ నేతలను ఉద్దేశించిన మాట్లాడిన ఎమ్మెల్యే.. ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్‌లో తన అభిప్రాయం చెప్పినందుకు కరీంనగర్ నుంచి తన మీద యుద్ధం స్టార్ట్ అయిందని పరోక్షంగా బండి సంజయ్‌ను ఉద్దేశించి కామెంట్స్ చేశారు. గతంలో కిషన్ రెడ్డికి రాజాసింగ్‌కు మధ్య బండి సయోధ్య కుదిర్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా బండి సంజయ్‌ను టార్గెట్ చేస్తూ రాజాసింగ్ వ్యాఖ్యలు చేయడం కమల దళంలో మరోసారి చర్చకు దారి తీసింది.కవిత చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సమర్థించారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనమంటూ కవిత చెప్పిన మాటలు నిజమేనేమో అని అన్నారు. పెద్ద ప్యాకేజీ దొరకితే తమ వాళ్లు ఎప్పుడో బీఆర్ఎస్‌తో కలిసిపోయేవారని అన్నారు. ప్రతీ ఎన్నికల్లో బీజేపీ నేతలు కుమ్మక్కయ్యారని అందువల్ల పార్టీ చాలా నష్టపోయిందంటూ రాజాసింగ్ సంచలన కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.

## సంపాదకీయం

# తెలంగాణ గుండెపై గులాబీ కుంపటి !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలంగాణ ఎప్పుడూ ఇంతగా దోపిడీకి గురికాలేదు. ఉమ్మడి ఎపిని పాలించిన నేతలు ఎప్పుడూ ఇంతగా అడ్డంగా తెలంగాణను దోచుకోలేదు. అలాగే రాష్ట్రం అప్పులపాలు కాలేదు. ఒక్క కుటుంబం గుప్పిట్లోనే అధికారం ఉండిపోలేదు. ప్రజల ధనమానప్రాణాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో దగాపడ్డది. దోపిడీకి గురయ్యింది. ఇది ముమ్మాటికీ నిజం. కళ్లకు కనిపిస్తున్న నిజం. తెలంగాణ కోసం రోడ్డున పడ్డ ఎందరో మోసపోయారు. ఓ కుటుంబ తెలంగాణను అప్పులపాటు చేసి, తమ బతుకుల బాగుచేసుకుని దర్జాగా వెలుగుతోంది. ఇంతగా డబ్బులు ఎక్కడివి. తెలంగాణను దోచుకున్నారని బిజెపి అంటోంది. కాంగ్రెస్ అంటోంది. కానీ దోపిడీని రుజువు చేసి ఆ కుటుంబ ఆస్తులను జప్తు చేసే కార్యక్రమం మాత్రం జరగడం లేదు. కాళేశ్వరం కెసిర్‌కు ఎటిఎం లాగా మారిందని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ఆరోపించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. అంటే రాజకీయ పార్టీలన్నీ ఒక్కటే. పరస్పరం దూషించు కుంటాయే తప్ప తప్పులు చేసిన వారిని దోషిగా నిలబెట్టలేరు. కెసిఆర్ కుటుంబం ఉద్యమకారులకు ద్రోహం చేసింది. ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబాలను మోసం చేసింది. అప్పులు చేసి ప్రజలను కూడా దగా చేసింది. ఇంతగా తెలంగానను దోపిడీ చేసిన పార్టీ టిఆర్ఎస్, బిఆర్ఎస్ తప్ప మరోటి కాదు. ఇప్పుడు ఆ పార్టీలో అధికారం కోసం లేదా పెత్తనం కోసం జరుగుతున్న పోరాటమే కవిత తిరుగుబాటు తప్ప మరోటి కాదు. ఇది ఏమాత్రం ప్రజలకు సంబంధం లేనిది. ఇకపోతే సొంత ఇల్లునే చక్కబెట్టుకోలేని కెసిఆర్ గత పదేళ్లుగా తెలంగాణను ఎలా పాలించారో తెలుసు కోవచ్చు. ఆయన ఓ అసమర్థ నేత అని అప్పుడూ.. ఇప్పుడూ రుజువు అవుతోంది. సిఎంగా కెసిఆర్ ప్రజలను ఎందుకు కలవాలని, తండ్రిని ఇంట్లోనే మూలన కూర్చుండబెట్టిన కెటిఆర్ పెత్తనం చేసేందుకు చేసిన ప్రయత్నాలే ఇప్పుడు పంచాయితీకి కారణమని భావించాలి. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ గుప్పిట్లో పెట్టుకున్న కారణంగానే సహించలేక సోదరి కవిత తిరుగబాటు ప్రకటించింది. ఇక్కడ తనకూ కొంత పెత్తనం దక్కక పోవడంతో పాటు, ఉమ్మడి ఆస్తుల విషయంలోనూ పంచాయితీ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎన్నికల్లో అధికారం కోల్పోయాక అసెంబ్లీకి రాకుండా, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా కెసిఆర్ చేసిన తప్పిదం వల్ల కెటిఆర్ చెలరేగి పోతున్నారు. ఇప్పుడు ఆయన కెసిఆర్ నాయకత్వాన్ని సవాల్ చేసే విధంగా తనకు అనుకూలంగా కోటరీని మలచుకున్నారు. పార్టీని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. హరీష్ రావును దూరం పెట్టారు. ఇదో రకంగా కెసిఆర్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని కవిత ఇప్పుడు చెప్పడం కాదు..ఎప్పుడో జరిగింది. బిఆర్ఎస్ కోసమే ఎంపి ఎన్నికల్లో సైలెంట్ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కేసుల భయంతోనే ఇదంతా చేస్తున్నారని ప్రజలు ఎప్పుడో గమనించారు. లిక్కర్ కేసులో అడ్డంగా బుక్కయిన కవిత ఇప్పుడు నీతులు మాట్లాడితే ప్రజలు నమ్మరు. ఈ కుటుంబంలో అందరూ అవినీతిపరులే అనడానికి ఎలాంటి సందేహం అక్కర్లేదు. తమ కులం వారికే పదవులు కట్టబెట్టడం, తెలంగాణతో సంబంధం లేని వారికి అధికారాలు కట్టబెట్టడం,కాంట్రాక్టులు కట్టబెట్టడం, తెలంగాణ పోరాటం చేసిన వారిని దూరం పెట్టడం అన్నీ ఓ క్రమపద్ధతిలో తమ దోపిడీకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలే అని చెప్పకతప్పదు. జయశంకర్ సార్ నుంచి కోదండరామ్ సార్ వరకు అందరూ దగాపడ్డవారే. ఎందుకంటే బిఆర్ఎస్ అన్నది కేవలం ముగ్గురు వ్యక్తుల ఆధిపత్యంలో నడిచింది. కెసిఆర్, కెటిఆర్, కవితలే దానికి బాస్‌లు. మిగీ ఎవరున్నా వారంతా పైకి కనిపించే డమ్మీలే. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని కవిత అంటున్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. ప్రజలను వెన్నుపోటు పొడిచిన వారికి కటుఉంబంలో కూడా వెన్నుపోట్లు పొడవడానికి వెరవరని కవిత వ్యాఖ్యలే చెబుతున్నాయి. తెలంగాణను అడ్డంగా నిలువునా దోచుకున్న తరవాత ఇప్పుడు కవిత  సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానని అంటే నమ్మడానికి తెలగాణ ప్రజలు సిద్దంగా లేరని గుర్తించడం మంచిది. దోచుకుంది చాలు. ఇక సొంత రాజకీయాలు తేల్చుకుని తెలంగాణను ప్రశాంతంగా బతకనీయాలి. ఎందుకంటే కెసిఆర్ కుటుంబం చేసిన అప్పుల కారణంగా తెలంగాణ వందేళ్లు వెనక్కి పోయింది. బంగారు తెలంగాణ అంటూ కెసిఆర్ తన కుటుంబాన్ని 24 క్యారట్ల గోల్డ్‌గా మార్చుకున్నారు. ఈ క్రమంలో తాజా ఎపిసోడ్ అన్నది కేవలం అధికారం కోసం రాజకుటుంబంలోజరిగే పోరాటం లాంటిదే. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని చెప్పక తప్పదు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు వారు తెగగబడతారని కూడా అనుకోవాలి. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారు.  అందులో కవిత పాత్ర కూడా ఉంది. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్ళది. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి కెసిఆర్. అలాంటి కెసిఆర్ తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించుకోవాల్సిన సమయమిది. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని రుజువు అయ్యింది. కాళేశ్వరం లాంటి పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. తేల్చేసారు. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకోవడానికి వెనకాడరని కవిత రుజువు చేశారు. అందుకే కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నది నూటికినూరుపాళ్లు నిజం. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది. అధికారం కోసం మాత్రమే వీరు రాజకీయం చేస్తున్నారు.కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని తేలింది. కాంగ్రెస్ విఫలం అయితే...ప్రజలు మరో ప్రత్యామ్నాయం చూసుకుంటారే తప్ప కెసిఆర్‌ను, ఆయన కుటుబాన్ని మాత్రం ఇక నమ్మరు.

# కంటితుడుపు మద్దతు ధరలు



**ఉత్పత్తి వ్యయం పెరిగినా పట్టించుకోని కేంద్రం**
**స్వామినాథన్ కమిషన్ సిఫార్సులపై చర్చించాలి**

న్యూఢిల్లీ : వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడ్డానికి 2006లో స్వామినాథన్ కమిషన్ కొన్ని విలువైన సూచనలు చేసింది. పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధర కల్పించాలని సిఫార్సు చేసింది. పాలకులు దానిని పట్టించుకున్నదే లేదు. పదకొండేళ్ళుగా మోడీ ప్రభుత్వం రైతులను ఉద్ధరిస్తున్నామంటూ..గా గొప్పలు చెప్పుకుంటూ, ఆచరణలో తీవ్ర ద్రోహానికి పాల్పడుతోంది. ఈ ఏడాది వరి మద్దతు ధర కేవలం రూ.69 పెంచింది. సాగు వ్యయం చాంతాడులా పెరిగితే  అది అందించిన సాయం లేషమాత్రమే. మొక్కజొన్న, కంది, మినుము, వేరుశనగ వంటి పంటలకు నిజమైన వృద్ధి రేటు- ఒక శాతం కన్నా తక్కువగానే ఉంది. ఒక క్వింటా వరి ఉత్పత్తికి జాతీయ సగటు- వ్యయం రూ.3135 కాగా, మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఘనంగా ప్రకటించిన మద్దతు ధర రూ.2369. పత్తికి రూ.16 వేల మేర కనీస మద్దతు ధర ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిపాదించింది. కేంద్రం తన మద్దతును రూ.7710కే పరిమితం చేసింది. రాగులు, జొన్న, నువ్వులు, కంది వంటి పంటల విషయంలోనూ ఇదే దుస్థితి! మోడీ ప్రభుత్వ మద్దతు ధరల ప్రహసనం కేవలం కంటితుడుపునకే తప్ప - రైతుల కష్టనష్టాలను, కన్నీరునూ అరికట్టటానికి కాదని అర్థమవుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగం కీలకమైన భూమిక వహిస్తోంది. కోట్లాది మంది రైతుల, వ్యవసాయ కార్మికుల, కౌలుదారుల అమూల్యమైన శ్రమ తగిన ప్రతిఫలం పొందకుండానే దేశంలోని అన్ని తరగతుల ప్రజలకు ఆహారంగా సమకూరుతోంది. వ్యవసాయం కార్పొరేటీకరణ చెందితే- మధ్య తరగతి ప్రజలు సైతం ఆహార ధాన్యాలను కొనుక్కోవటానికి పెద్దఎత్తున ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. భారతదేశపు లక్షలాది గ్రామాల్లో ఉన్న రైతులను, వ్యవసాయ కార్మికులను, వారంతా ఆధారపడే వ్యవసాయరంగాన్ని కాపాడుకోవడం దేశంలోని ప్రజలందరి కర్తవ్యం. అందుకోసం ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన సిఫార్సులు అమలు చేయాలని రైతులూ, రైతు సంఘాలూ చాలా ఏళ్లుగా సాగిస్తున్న పోరాటంలో నిజాయితీపై చర్చించాలి. రైతుకు మద్దతు ఇవ్వడం అంటే దేశపు వెన్నెముకకు అండగా నిలబడడమేనని గుర్తించాలి. మద్దతు ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మళ్లీ అన్యాయం చేసింది. ఉత్పత్తి వ్యయంతో సంబంధం లేకుండా బుధవారం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలను, రైతు సంఘాల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేసి, కంటితుడుపు తతంగంగా ధరల నిర్ణయం చేసింది. రైతులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తుందని స్వీయభజన చేసుకునే బిజెపి దగాకోరుతనానికి కనీస మద్దతులో కొరవడ్డ చిత్తశుద్ధే ఒక ఉదాహరణ. ఏటేటా పెరుగుతున్న పెట్టు-బడికి, మద్దతు ధరకీ లంగరు అందక తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్న రైతాంగం దాదాపు నాలుగు దశాబ్దాలుగా రక్షణ కోసం గావుకేక వేస్తోంది. 1995 - 2022 మధ్య దేశంలో 3 లక్షల 96 వేల 438 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. వ్యవసాయం బతుకు భరోసా ఇవ్వక ప్రతిరోజూ దేశంలో 33 మంది అన్నదాతలు ప్రాణాలు తీసుకుంటున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. రైతు కన్నీరు కార్చిన చోట అభివృద్ధికి, ఆధునికతకీ అర్థమే లేదని సామాజికవేత్తలు తరచూ ఉటంకిస్తారు. మరి ఏటా ఇంతమంది రైతుల ఉసురు తీసుకుంటున్నా పాలకులు సీరియస్‌గా ఆలోచించడం లేదు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణ పథకాన్ని కొనసాగించటం గురించి గొప్పగా చెబుతూనే- దీనివల్ల ఖజానాపై రూ.15 వేల 640 కోట్ల భారం పడుతుందని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ వాపోయారు. కొన్ని లక్షల కోట్ల వ్యయప్రయాసలను నిత్యం మోస్తున్న రైతులకు అందించే రుణ సహాయాన్ని 'భారం'గా భావించటం లోనే ఈ పాలకుల మొసలి కన్నీరు బయటపడుతుంది. కేంద్ర ప్రభుత్వం అరకొరగా అందిస్తున్న రూ.6 వేల పిఎం కిసాన్‌లో నమోదైన రైతుల సంఖ్య 9 కోట్ల 70 లక్షలు మాత్రమే! కార్పొరేట్లకు ఏటా లక్షల కోట్ల లబ్ధి చేకూర్చే మోడీ ప్రభుత్వం ఈపాటి సహాయానికే గొప్పలు చెప్పుకోవడం సరికాదు

## ‘బంగ్లా’లో యూనస్ ధ్వంస రచన



ఒక రంగంలో లబ్ధప్రతిష్ఠుడైనంత వ.ాత్రాన సదరు వ్యక్తి అన్ని రంగాల్లోనూ విశేషంగా రాణించగలడని చెప్పలేం. పొరుగున ఉన్న బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్‌ను ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అల్లర్లకు, రాజకీయ అస్థిరత్వానికి మారుపేరుగా నిలిచిన బంగ్లాదేశ్‌లో పుట్టిపెరిగిన యూనస్ మైక్రో ఫైనాన్స్ బ్యాంక్ ద్వారా సూక్ష్మరుణాలను అందజేసి లక్షలాది ప్రజలను పేదరికంనుంచి బయటపడవేసిన ఘనతను సొంతం చేసుకున్నారు. ఆయన కృషికి గాను సుమారు పాతికేళ్ల కిందట నోబెల్ శాంతి బహుమతి కూడా లభించింది. అయితేనేం, గత ఏడాది రిజర్వేషన్ల గలభా కారణంగా ప్రధాని షేక్ హసీనా పదవి పోగొట్టుకుని, భారత్‌కు పరారై వచ్చిన తర్వాత ప్రభుత్వ తాత్కాలిక సారథిగా పగ్గాలు చేపట్టిన యూనస్, గత తొమ్మిది నెలలుగా పాలనను పట్టాలెక్కించలేక పడరాని పాట్లు పడుతున్నారు. మైక్రోఫైనాన్స్ బ్యాంకర్‌గా, ప్రొఫెసర్‌గా పేరొందిన ఈ పెద్దాయనకు పాలనానుభవం నాస్తి. రాజకీయానుభవం శూన్యం. ఫలితంగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఇంటాబయటా వివాదాలకు కారణమవుతున్నాయి. అవామీలీగ్ అధినేత షేక్ హసీనాతో ఆయనకు గతంనుంచీ విభేదాలు ఉన్నాయి. నోబెల్ సంస్థ యూనస్‌కు శాంతి బహుమతి ఇచ్చినా, పేదలను రుణాల ఊబిలోకి నెట్టివేశారంటూ ఆయనను హసీనా బహిరంగంగానే విమర్శించేవారు. దీనికితోడు కార్మిక చట్టాలను ఉల్లంఘించారంటూ ఏణ్ణర్థం కిందట బంగ్లాదేశ్ కోర్టు యూనస్‌కు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. కాకతాళీయంగా ఆ సమయంలో అధికారంలో ఉన్నది షేక్ హసీనాయే కావడం ఇద్దరికీ మరింత దూరం పెరిగేందుకు దోహదపడింది. ఈ పరిణామాల నేపథ్యంలో యూనస్ ముందుగా హసీనాపైనా, ఆమె పార్టీపైనా గురిపెట్టారు. హసీనా ప్రధాన అనుచరులను అరెస్ట్ చేయించడంతో శాంతించకుండా ఏకంగా ఆమె పార్టీనే నిషేధించారు. పాకిస్తాన్‌లో బెంగాలీల స్వయం ప్రతిపత్తికోసం పోరాటం సల్పి, స్వతంత్ర బంగ్లాదేశ్ ఆవిర్భావంలో కీలకపాత్ర పోషించిన, ఏడున్నర దశాబ్దాల చరిత్ర కలిగిన అవామీలీగ్‌పై ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద వేటు వేయడం సహజంగానే లక్షలాది పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి కారణమైంది. పార్లమెంటు అనుమతి లేకుండా ఒక రాజకీయ పార్టీని ఎలా నిషేధిస్తారంటూ హసీనా ప్రశ్నించడంలో అర్థం లేకపోలేదు. మరోవైపు ఆమెకు ఆశ్రయం ఇచ్చిందన్న అక్కసుతో భారత్‌తో కోరి కయ్యానికి కాలు దువ్వుతున్నారు.స్వతంత్ర బంగ్లాదేశ్ ఆవిర్భావంలో భారత్ పోషించిన పాత్ర ఎటువంటిదో ఆ దేశంలో ఎవరిని అడిగినా చెబుతారు. కానీ యూనస్ ప్రభుత్వానికి ఇవేమీ పట్టడం లేదు. భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలకు తామే దిక్కనే విధంగా చైనా గడ్డపైనుంచి ఆయన చేసిన ప్రకటన ఇరుదేశాల స్నేహ సంబంధాలను దెబ్బతీసింది. అంతటితో ఊరుకోకుండా ఇటీవల టగ్ బోట్ల నిర్మాణానికి భారత ప్రభుత్వ రంగ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని తెగతెంపులు చేసుకున్నారు. ఇందుకు ప్రతిగా బంగ్లాదేశ్ నుంచి పలు దిగుమతులపై భారత్ ఆంక్షలు విధించడంతో రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు కూడా బలహీనపడ్డాయి. తాను తాత్కాలిక సారథినేనన్న విషయానికి విస్మరించి, నియంత పోకడలు పోతున్న యూనస్ వైఖరిపై బంగ్లాదేశ్‌లో నిరసనలు పెల్లుబుకుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన రాజీనామా చేస్తున్నట్లు ఇటీవల పుకార్లు గుప్పుమనడంలో ఆశ్చర్యమేముంది? ఇవన్నీ నిజం కాదంటూ ప్రభుత్వం కొట్టిపారేసినా, ఎన్నికలు జరిగేంతవరకూ యూనస్ ప్రభుత్వం ఉంటుందా, ఊడుతుందా అనే సందేహం అందరిలోనూ నెలకొంది. ప్రపంచమంతా మెచ్చిన వ్యక్తికి అధికారం చేపట్టాక ఏమైంది? ఈ ప్రశ్న ఇప్పుడు బంగ్లాదేశ్‌లోని ప్రతి పౌరుడినీ వేధిస్తోంది.

## తప్పు చేస్తేనే క్షమాపణలు చెబుతాను.. కన్నడ భాష వివాదంపై కమల్ హాసన్

తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ప్రముఖ నటుడు కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలకు గానూ ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పాలనే డిమాండ్లు వెల్లువెత్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజా వివాదంపై కమల్ హాసన్ స్పందించారు. ఈ విషయంలో క్షమాపణలు చెప్పేందుకు ఆయన నిరాకరించారు. తప్పు చేసి ఉంటేనే క్షమాపణలు చెప్తానని స్పష్టం చేశారు. ‘నేను తప్పు చేస్తే క్షమాపణలు చెప్తాను. లేదంటే చెప్పను. ఇది నా శైలి.  ఈ విషయంలో ప్రజలు జోక్యం చేసుకోవద్దు’ అంటూ చెప్పుకొచ్చారు. భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం అని తాను చట్టం, న్యాయాన్ని నమ్ముతానని వ్యాఖ్యానించారు.
ఇంతకీ ఏం జరిగిందంటే..?
కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం చెన్నైలో జరిగిన సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో కమల్‌హాసన్ మాట్లాడుతూ.. ‘కన్నడం.. తమిళం నుంచి పుట్టింది’ అని కామెంట్ చేశారు. ఇదే కార్యక్రమానికి కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కూడా హాజరయ్యారు. ఆయన ఎదుటే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉయిరే, ఉరవే తమిళే (నా ప్రాణం, నా బంధుత్వం తమిళం) అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన కమల్ హాసన్ అనంతరం కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌ని ఉద్దేశించి మాట్లాడారు. ‘శివరాజ్‌కుమార్ వేరే రాష్ట్రంలో నివసిస్తున్నా నా కుటుంబ సభ్యుడు. అందుకే ఆయన ఈ రోజు ఇక్కడ ఉన్నారు. అందుకే నా ప్రసంగం మొదలుపెట్టేటప్పుడు.. నా జీవితం, నా కుటుంబం తమిళ భాష అని చెప్పా. మీ భాష (కన్నడ) తమిళ నుంచే పుట్టింది. ఆ విధంగా మీరు భాగస్వామి అయ్యారు’ అని శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నారు. అయితే తమిళం నుంచి కన్నడ పుట్టిందన్న కమల్ వ్యాఖ్యలపై కన్నడ సంఘాలు భగ్గుమన్నాయి. బెంగళూరులో థగ్‌లైఫ్ సినిమా బ్యానర్లను కొందరు ఆందోళనకారులు చించివేశారు. ‘కర్ణాటకలో మీకు వ్యాపారం కావాలి.. కానీ కన్నడ భాషను అవమానిస్తారా?’ అని ధ్వజమెత్తారు.

## శనీశ్వర అనుగ్రహం పొందాలి !

కాకినాడ : శనిప్రభావం వల్ల మంచీచెడూ రెండూ జరుగుతాయి. శనీశ్వరుడి వల్ల మంచే ఎక్కువగా జరుగుతుంటుంది. అలాగే శనీశ్వరుడిని ఆరాధిస్తే పరిహారం కూడా అవుతుంది. అందుకే శని అని పిలువకూడదు... శనీశ్వరుడు అనే పిలవాలని అంటారు. ఎందుకంటే.. శనీశ్వరుడి ప్రభావం వద్దే వద్దు అనుకునే వారే అధికంగా ఉంటారు. ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని అనే ఈ పేర్లు వింటేనే చాలామంది వణికి పోతారు. కానీ శనీశ్వరుడు ఇచ్చే విశేషాలను గురించి తెలుసుకుంటే.. శనిప్రభావంతో ఏర్పడే నష్టాలను చూసి జడుసుకోము. శనీశ్వరుడిని ఆరాధిస్తాం. అదెలా గంటే? నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం ఛాయా మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరం' అంటారు.నీలాంజనం- అంటే నల్లటి కాటుక రూపంలో ఉండే వాడని, రవిపుత్రం అంటే.. సూర్యుని పుత్రుడని, యమాగ్రజం-అంటే యమునికి సోదరుడని, ఛాయా మార్తాండ సంభూతం .ఛాయాదేవికి మార్తాండుడికి అంటే సూర్యునికి జన్మించిన వాడైన శనీశ్వరునికి నమస్కరిస్తున్నానని అర్థం.ఈ శ్లోకాన్ని స్మరిస్తే శనీశ్వరుడు మిమ్మల్ని అనుగ్రహిస్తాడు. శనీశ్వరుడిని మనం ఎప్పుడు శని శని శని అని పిలవకూడదు. 'శనీశ్వరుడు' అని మాత్రమే అనాలి.ఈశ్వర శబ్దం ఎక్కడైతే ఎక్కువగా ఉందో అక్కడ ఐశ్వర్యం ఉంటుంది. శివుడిని ఈశ్వరుడు అంటాం. మహేశ్వరుడు అని కూడా అంటాం. అలాగే వేంకటేశ్వర స్వామి వారి పేరులో కూడా వెంకట ఈశ్వరుడు అని వుంది. శనీశ్వరు డంటే భయపడాల్సిన అవసరం లేదు.నవగ్రహాలను పూజించేటప్పుడు శనీశ్వరుడిని భక్తిగా నమస్కరిం చుకుంటే సరిపోతుంది. అలాగే ఆయనకు నీలం రంగు, నలుపు రంగు వస్త్రాలను ఎక్కువగా ధరించడం.. శనీశ్వరునికి ప్రీతికరమైన చిమ్మిలి...ని ( నువ్వులు వేయించి ,బెల్లంతో కలిపి దంచిన ఆహార పదార్థము ...అదే నువ్వుల పిండి ...దీనిని నాగుల చవితి రోజున కూడా తయారు చేస్తారు.. వేయించ కుండా తయారు చేస్తే ఎక్కువ కాలము నిల్వ వుండదు).  నివేదనం చేయడం ద్వారా, శివారాధన చేయడం ద్వారా శనీశ్వరుని అనుగ్రహం పొందవచ్చు. తద్వారా శనిగ్రహ ప్రభావంతో ఏర్పడే దోషాలు.. యోగ ఫలితాలను ఇస్తాయి. శనీశ్వరుని ప్రభావంతో కొన్ని కష్టాలు కలిగినా.. ఆయనను పూజించడం, గౌరవించడం ద్వారా ఆయన అనుగ్రహం లభిస్తుంది.కానీ శనిప్రభావం రావాలని మనం కోరుకోవాలి.



ఆధ్యాత్మికం

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ అన్నదానం**



**పెద్దపల్లి ప్రతినిధి :** రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలు శుక్రవారం పెద్దపల్లిలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకురి అవినాష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భూషణవేన సురేష్ గౌడ్, బొంకూరి అవినాష్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో రూపొందించి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి శ్రీధర్ బాబు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. రాష్ట్రం ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు కీరోల్ పోషిస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని కొనియాడారు. రాష్ట్రానికి ప్రపంచం నలుమూలల నుండి పెట్టుబడులు రాబట్టడంలో మంత్రిగా శ్రీధర్ బాబు సక్సెస్ అయ్యారని కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్. రాజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ జడల సురేందర్, మాజీ సర్పంచ్ తుల మనోహర్ రావు, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, నాయకులు బూతగడ్డ సంపత్, తూముల సుభాష్, పాగాల శ్రీకాంత్, అమ్రేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మస్రత్, ముత్యాల నరేష్, నాంసాని శ్రీనివాస్, తూముల మహేష్ పూదరి మహేందర్, మసూద్, నదీమ్, జయ ప్రకాష్, గుర్రాల రాజు, దేవనంది దేవరాజ్, నక్క సతీష్, సల్మాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం



**పెద్దపల్లి ప్రతినిధి :** హైదరాబాద్ నుండి మంచిర్యాలకు వెళుతున్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు పెద్దపల్లి ప్రగతి నగర్ వద్ద బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి ఎమ్మెల్సీ కవిత పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాగతం పలికిన వారిలో బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష, నాయకులు బండారు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి జన్మదిన వేడుకల్లో అల్పాహారం పంపిణీ





**యైటింక్లయిన్ కాలని. :** సింగరేణి రామగుండం ఓసీపీ.1 ప్రాజెక్టులో శుక్రవారం ఐఎన్టీయూసి ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం ప్రాజెక్ట్ యూనియన్ పిట్ కార్యదర్శి గునుగంటి వెంకటస్వామి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆవరణలో ఏర్పాటుచేసిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ముందుగా, తోటి సభ్యులతో, కార్మికులతో కలిసి స్థానిక అమ్మవారి ఆలయంలో మంత్రి భార్యాపిల్లల పేరిట ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం జన్మదిన కేక్ కట్ చేసి, మంత్రి శ్రీధర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇక ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఉద్యోగులకు స్తానిక క్యాంటీన్ లో ఉదయం, మధ్యాహ్నము సమయాల్లో టీ, టిఫిన్ లు అందజేశారు. అలాగే రెండవ, మూడవ బదిలీ ఉద్యోగులకు కూడా ఉచిత టీ లు అందజేశారు. ఇక ఈ జన్మదిన వేడుకల్లో యూనియన్ నాయకులు ఎం. ప్రభాకర్ రెడ్డి, రామచంద్రరావు, టి. ప్రవీణ్ రెడ్డి, గంధం శ్రీనివాస్, జంజర్ల తిరుపతి, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట,మే 30,:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో జిల్లాస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఎదిగి మంత్రిగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో శ్రీధర్ బాబుది ముఖ్యపాత్ర అని కొనియాడారు.కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకట్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి బాలపోచయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు కరివేద కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం, మండల ఫిషరీస్ చైర్మన్ జెట్టి మల్లేశం,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమాల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బడుగు లింగం, గొడుగు నర్సయ్య ముదిరాజ్, నవీన్ రెడ్డి, గూడ నరేందర్ రెడ్డి,జుట్టు నగేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కోరుకున్న ప్రభుత్వమే అధికారంలోకి వచ్చింది

- పేదల సొంతింటి కల సహకారం చేస్తాం
- ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుల పోసి లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**పెద్దపల్లి ప్రతినిధి :** ప్రజలు కోరుకున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, పేదల సొంతింటి కల సహకారం చేస్తామని, బిఆర్ఎస్ పార్టీ లాగా మాయ మాటలు చెప్పే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు మండలంలోని లాలపల్లి, ఎలిగేడు,ర్యాకల్ దేవుపల్లి, రాములపల్లి గ్రామాల్లో శుక్రవారం సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణలు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే ఆనంతరం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను అమలు చేస్తామని అన్నారు. ఎలిగేడు నుండి లాలపల్లి వరకు 3 కోట్ల తో రోడ్డు నిర్మాణం చేయబోతున్నట్లు తెలిపారు. లాలపల్లి నుండి చీమల పేట వరకు బీటీ రోడ్డు పూర్తి చేసుకున్నామని,ఎలిగేడు మండల కేంద్రంలో సీసీ రోడ్లు,డ్రైనేజీ ల కోసం కోటి రూపాయల నిధులు ఖర్చు చేశామని అన్నారు. ఎలిగేడు బైపాస్ నుండి సుల్తాన్ పూర్ వరకు రోడ్డు నిర్మాణం చేయబోతున్నట్లు తెలిపారు. ఎలిగేడు మండలాన్ని అభివృద్ధికి కృషి చేస్తున్నామని త్వరలోనే పోలీస్ స్టేషన్ ను ప్రారంభం చేయబోతున్నామని, పెద్దపల్లి నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల అందించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వ నిబంధనలు అనుసరించి నిర్మాణం చేసుకోవాలని కోరారు. ఎలిగేడు మండల లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలును పూర్తి చేసిందని,ధాన్యం తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఇన్ని కార్యక్రమాలను సంపూర్ణంగా పూర్తి చేస్తున్నామంటే వీటన్నింటికీ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అండ మూలంగానే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్,ఈ ఈ, హౌసింగ్ అధికారులు ఎలిగేడు మండల అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాలా సంతోష్ రావు, రాజేశ్వర్ రెడ్డి, వెంకటశ్వర్ రావు, సత్తన్న, మనోహర్ రావు, రమేష్, రాంచంద్రం రెడ్డి, అంజయ్య, వెంకట్ రెడ్డి, కారణతి, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# దొడ్డి దారిలో అక్రమ ఇసుక రవాణా

- సామాన్యులకు పెను భారంగా మారింది
- అరికట్టలేని రెవెన్యూ అధికారులు..

**పెగడపల్లి, మే 30 :** ధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి, ధర్మారం మండల అధికారుల నిర్లక్ష్యం వల్లనే అక్రమ ఇసుక రవాణ సామాన్యులకు పెను భారంగా మారిందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. పెద్దపల్లి నుండి జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలానికి దొడ్డి దారిలో అక్రమ ఇసుక దందా జోరుగా సాగుతుంది, మండలంలోని ఎల్లపూర్ గ్రామ శివారులో ఇసుకను కుప్పలుగా పోసి అక్రమంగా నిలువ చేసిన ఇసుకను కొందరు దళారులు ఆక్కడి నుండి గ్రామాలకు అడ్డ దారిలో ఇసుక సరఫరా చేస్తు దండిగా సొమ్ము చేసుకుంటున్నారని అధికారుల కనుసైగల్లోనే జరుగుతుంనట్టు మండలం అంతాటా కోడై కూస్తుంది, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉండేందుకు అనుమతులు జారీ చేసిన విషయం తెలిసిందే, ధర్మారం మండల రెవెన్యూ అధికారులు చూసి చూడనట్టు నిర్లక్ష్యం చేయటం మూలంగా అదికాస్తా అవకాశంగా మలుచుకొని దళారులకు మూడు పువ్వులు ఆరు కాయలు గా దందా చేస్తు దండిగా జేబులు నింపుకుంటున్నారు. పలు మార్లు పత్రికలలో వార్తలు వచ్చినప్పటికిని ధర్మారం, పెగడపల్లి మండలాల అధికారులు పట్టించుకోకపోవటం వలన సామాన్యులకు పెను బారంగా మారిందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.



ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా ను అరికట్టి దళారుల పై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కోల్ బెల్ట్‌లో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు







**యైటింక్లయిన్ కాలనీ. :** సింగరేణి కార్మిక క్షేత్రంలో, బొగ్గు గనులపై, శుక్రవారం రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం స్తానిక శ్రీపాద రావు కూడలిలో ఐఎన్టియూసి రెండవ బ్రాంచ్ ఉపాద్యాక్షులు బదావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ఐఎన్టియూసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహామండలి ఛైర్మెన్ బి.జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, ముందుగా స్వర్గీయ మాజీ శాసన సభా స్పీకర్ డి.శ్రీపాద రావు విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం సింగరేణి పరిశుద్ధ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక, శ్రీధర్ బాబు మంత్రి అయ్యాకే, తెలంగాణ రాష్ట్రంలోని పరిశ్రమల అభివృద్ధికి రెండు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను తెచ్చారన్నారు. అలాగే నేడు సింగరేణిలో 19 వేల మంది యువ కార్మికులు, 19 వందల మంది మహిళా కార్మికులు ఉన్నత చదువులు చదివిన వారు ఉన్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని ఐటి పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు పూనుకున్నది కూడా మంత్రి శ్రీధర్ బాబు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అంతేకాకుండా, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి, వత్తిడి చేసి గత సంవత్సరం సింగరేణి పర్మనెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు కూడా ఐదు వేల రూపాయలు ఇప్పించిన ఘనత కూడా శ్రీధర్ బాబు దేనని జనక్ పేర్కొన్నారు. అలాగే ఓసిపి. త్రీ ప్రాజెక్టు ఆవరణలో, వకీల్ పల్లి గని ఆవరణలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు జరిగాయి. వేరువేరుగా జరిగిన ఈ జన్మదిన వేడుకల్లో యూనియా కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శులు ధర్మపురి, ఎండి. అక్రమ్, కేంద్ర కమిటీ కార్యదర్శులు గడ్డం తిరుపతి యాదవ్, వాసంశెట్టి మార్కండేయ, ఐ. సంపత్ రెడ్డి, ఎన్. దశరథం గౌడ్, ఓసిపి.3 ప్రాజెక్ట్ కార్యదర్శి కొంగర రవీందర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎస్.కె. అక్బర్ అలీ, కార్యదర్శి పోగుల వీరారెడ్డి, వెంకట్రావుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సిహెచ్. సదానందం, నాయకులు లక్ష్మణరావు, తోకల సమ్మయ్య, కర్క శ్రీనివాస్, ఎస్. మల్లేష్, వై. మల్లికార్జున్, వై. రమేష్, అవినాష్, హరిహరన్, అబిడి రాజిరెడ్డి, రోడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఎక్కిన తెలంగాణ డాక్టర్లు

**కూకట్‌పల్లి మే 30 :** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం కూకట్‌పల్లి కి చెందిన పదిమంది డాక్టర్లతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీ రెడ్డి తన డాక్టర్ల బృందంతో కలిసి నేపాల్ దేశం నుండి ట్రెక్కింగ్ చేస్తూ ఎవరెస్టు బేస్ క్యాంప్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ ఎవరెస్ట్ డే ను పురస్కరించుకొని నేల మట్టం నుండి ఎవరెస్టు బేస్ క్యాంప్ 5364 మీటర్లు ఎక్కగా అక్కడి నుండి కాలపత్తర్ 5555 మీటర్ల ఎత్తు ఎక్కామని తెలిపారు. ఎవరెస్ట్ డే సందర్భంగా చేరుకున్నందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎవరెస్ట్ శిఖరం ఎక్కే బేస్ క్యాంప్ వద్ద జాతీయ జెండాను ఎగరవేసేందుకు అక్కడకు చేరుకున్నట్లు ఫోన్ లైన్లో తెలిపారు. ఈ కార్యక్రమంలొ డాక్టర్ కేదర్ వంశీధర్, డాక్టర్ ప్రదీప్ రెడ్డీ, డాక్టర్ కమలాకర్, డాక్టర్ పవన్, డాక్టర్ రమేష్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ శివ, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# గాలిలో కాక రోడ్డుపై వస్తే ప్రజల ప్రతీ ఇబ్బందులు తెలిసేవి

## ◆ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు



**మానకొండూర్,మే 30,:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ...... కరీంనగర్ కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ ఎన్నికల మీటింగ్ లా ఉందని, ఉత్తమ్ కుమార్ రెడ్డి గాలిలో వచ్చి గాలిలో పోయిండేకాని జిల్లా అభివృద్ధికై మాట్లాడిందేమీ లేదు కాబట్టి ఈ మీటింగ్ అట్టర్ ఫ్లాప్ అని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి గుంగుల కమలాకర్ జిల్లా సమస్యలపై కలెక్టర్ కు ఇచ్చిన రిప్రంజంటేషన్ ను కప్పిపుచ్చడానికే ఏర్పాటు చేసిన మీటింగ్ లో ఇందిరమ్మ ఇళ్లకు జిల్లా నుండి వచ్చిన 50వేల దరఖాస్తులపై స్పష్టత ఇవ్వలేదని, గ్రామసభల ద్వారా దరఖాస్తులు తీసుకుని కాంగ్రెస్ నాయకులకు డబ్బులు ఇస్తేనే ఇండ్లకు అర్హులను ఎంపిక చేస్తుండగా జాబితాలో నిజమైన నిరూపేదల పేర్లే లేవని ఆరోపించారు.రాజీవ్ యువశక్తి పథకానికి సిబిల్ స్కోర్ ఎందుకని ఈ పథకం కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే చెప్పాడు కనుక కాంగ్రెస్ యువశక్తిలా కనిపిస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి, కలెక్టర్ దీనిపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.రైతుబంధు ఎంతమందికి ఇచ్చిరో చెప్పనేలేదని, తడిసిన వడ్ల కొనుగోళ్ళపై అధికారులను ఎందుకు నిలదీయలేదని ప్రశ్నిస్తూ విత్తనాలు, ఎరువుల గురించి స్పష్టతే ఇవ్వలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాట్లాడని నీటిపారుదల మంత్రి ఎందుకచ్చి పోయిండో అర్థం కావడంలేదంటూ గోదావరి నీళ్ళను పక్క రాష్ట్రానికి తరలించే ప్రయత్నాన్ని ఆపే భాద్యత జిల్లా మంత్రి శ్రీధర్ బాబుకు లేదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వంలో నిధులు మంజూరైన కల్వల ప్రాజెక్ట్ ఊసే లేదని,జిల్లాలోని తూములు, కాలువల మరమ్మతులకు నీటిపారుదల శాఖ ద్వారా ఎన్ని నిధులు కేటాయించారో చెప్పలేదు కాబట్టి ఇది ఒక బోగస్ అని అన్నారు. ప్రాజెక్టులలో ఇసుక వల్ల నీళ్ళు తగ్గడంతో నీళ్ళు నింపే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని, జిల్లాలో ఇసుక మాఫియా చెలరేగిపోతుందని ఫిర్యాదు చేసినా పట్టించుకున్న అధికారులే లేరని, మంత్రులకు ఎమ్మెల్యేలకు ఇసుక కమీషన్లపై గొడవలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ కార్యకర్తలే చెప్తుంటే ఇసుకపై ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిన జిల్లా ఆసుపత్రి పరిస్థితి ప్రస్తుతం అధ్వానంగా ఉందని తెలిసి స్పందించక పోవడం పట్ల ప్రజా ఆరోగ్యంపై కాంగ్రెస్ కు ఉన్న చిత్తశుద్ధి అర్థమైందన్నారు. ఈ రివ్యూ మీటింగ్ తో జిల్లా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని గాలిలో కాకుండా రొడ్డుపై నుండి వస్తే ప్రజల ప్రతీ ఇబ్బందులు తెలిసేవని ఇకనుండి గాలిలో వచ్చిపోయే వ్యవహారం చేయకుండా బిఆర్ఎస్ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని లేదంటే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గొప్ప తీర్పు ఇస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు చల్లా హరి శంకర్, మండలాధ్యక్షుడు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి, శాతరాజు యాదగిరి, నాయకులు, పిట్టల మధు, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, గుర్రం కిరణ్ గౌడ్, శేఖర్, పిండి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి

## ◆ ఊషన్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య ◆ తల్లిదండ్రులు డబ్బులు వృధా చేసుకోవద్దని సూచన



**సుల్తానాబాద్, మే 30:** పెద్దపల్లి జిల్లా, కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్వయం అభ్యసన కేంద్రం లో శుక్రవారం పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ (పిటిఎం) ఈర్ల సమ్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఈర్ల సమ్మయ్య తల్లిదండ్రులను కోరారు. పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, యువతీ, యువకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు ప్రైవేటు విద్యపట్ల మోజు విడనాడాలని, ప్రైవేట్ పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల పిల్లలే టాపర్లుగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. కొందరు తల్లిదండ్రులు తాము కష్టపడి సంపాదించిన డబ్బును ఫీజుల పేరిట ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి ధారాదత్తం చేస్తున్నారని, ప్రతి పైసా ఎంతో విలువైందని, డబ్బులు ఊరికే రావని ఆయన అన్నారు. ఫీజుల రూపంలో చెల్లించే వేలాది రూపాయల డబ్బును పిల్లల పేరు మీద బ్యాంక్ లేదా పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేసుకోవాలని ఈర్ల సమ్మయ్య తల్లిదండ్రులకు కోరారు. చదువులో, సౌకర్యాల్లో ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు చాలా మెరుగ్గా ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన కోరారు. ఊషన్నపల్లి పాఠశాల పిల్లలు అన్ని అంశాల్లో అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నారని, పాఠశాలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా "బెస్ట్ స్కూల్ అవార్డు", జిల్లా విద్యాశాఖాధికారి చేతులమీదుగా "చాంపియన్ స్కూల్ అవార్డు" అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో యూకేజి నుంచి ఐదవ తరగతి వరకు పిల్లలకు హిందీ భాషను నేర్పిస్తామని, కంప్యూటర్ ఆధారిత విద్య ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధనను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమలో హెచ్.ఎం ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, యువతీ, యువకులు, పలువురు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమై ముందు సాగాలి

## ◆ సిపిఐ కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్



**యైటింక్లయిన్ కాలని. :** స్థానిక యూనియన్ కార్యాలయంలో శుక్రవారం సీపీఐ కమాన్ పూర్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని, అలాగే రాష్ట్ర మహాసభలు, జిల్లా మహాసభలు జరుగుతున్న సందర్భంగా, మండల స్థాయి మహాసభలు కూడా జరుపుకోవాలన్నారు. మహాసభలను ఘనంగా జరుపుకుని కమ్యూనిస్టు పార్టీని ముందుకు తీసుకు వెళ్లే విధంగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజలతో మమేకమై పోరాటాలు చేపట్టేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడ కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని, పేద ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండా, అదే కమ్యూనిస్టు పార్టీ జెండా అన్నారు. మావోయిస్టులను లేకుండా చేస్తామని చెప్పి మూడవసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, మావోయిస్టులపై దాడులు చేసి చంపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వారు చర్చలకు వస్తామంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు పిలవడం లేదని సిపిఐ పార్టీ ప్రశ్నిస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునర్ ఆలోచించి, మావోయిస్టులను చర్చలకు పిలవాలని, భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇక మరోవైపు బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసుకుంటూ, నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందని ఆరోపించారు. అధికారంలోకి రాకముందు నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అసలు ఉద్యోగాలే లేకుండా చేస్తున్నాయని ఆరోపించారు. ప్రైవేటీకరణకు మొగ్గు చూపుతూ, ప్రభుత్వ రంగ సంస్థలనే మూసివేసే దిశలో నేడు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఇంకా ఈ సమావేశంలో నాయకులు ఎల్. ప్రకాష్, కందుకూరి రాజరత్నయ్య, బుర్ర తిరుపతి, జిగురు రవీందర్, పి. శంకర్, ఆంజనేయులు, ఆవుల రవికుమార్, అల్లా రవీందర్, బొంత రాజు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన ఆలయ ఫౌండేషన్







**(హైదరాబాద్) బ్యూరో:** పశ్చిమగోదావరి జిల్లా బంటుమిల్లి మండలం తుమ్మిడి గ్రామానికి చెందిన వెలివేల సత్యనారాయణ ఐపిఎస్ ( మల్టీ జోన్ - 2, ఐ జి) తల్లి శ్రీమతి వెలివేల సీతారామమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ (మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ) విధి నిర్వహణలో తీరిక లేకుండా ఉండడంతో పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ లో తన మార్గదర్శకత్వంలో నడుస్తున్న ఆలయ ఫౌండేషన్ సభ్యులను పరామర్శించి రావలసిందిగా ఆదేశించారు. నరహరి ఆదేశానుసారం ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్, మూగల మహేష్ బృందం ఈరోజు పశ్చిమగోదావరి జిల్లాకు చేరుకుని మాతృవియోగంలో ఉన్న సత్యనారాయణ ఐపీఎస్ ను పరామర్శించి కీర్తిశేషులు వెలివేల సీతారామమ్మ కు ఘన నివాళు లర్పించి, కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## శిక్షణ పూర్తిచేసిన చిన్నారులకు సర్టిఫికెట్ల పంపిణీ

**యైటింక్లయిన్ కాలని. :** రామగుండం కార్పొరేషన్ పరిధి వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో శుక్రవారం అబాకస్ సమ్మర్ క్యాంపు కార్యక్రమం జరిగింది. అబాకస్ వేదిక్ మ్యాథ్స్ అకాడమీ నిర్వాహకురాలు మంజుల ఆధ్వర్యంలో ఉదయం జరిగిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో, ఈ క్యాంపులో శిక్షణ పూర్తి చేసుకున్న చిన్నారులకు, ఆశ్రమ వృద్ధుల చేతులమీదేగా సర్టిఫికెట్ల పంపిణీ జరిగింది. అనంతరం అకాడమీ నిర్వాహకులు ఆశ్రమ వృద్ధులకు పండ్ల పంపిణీ, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అకాడమీ నిర్వాహకురాలు మంజుల సేవా నిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జ్యోతి గాంధీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు దయానంద్ గాంధీ, అశ్రమ బాధ్యులు పిటి స్వామి, సత్యనారాయణ, సత్తయ్య, పౌండేషన్ బాధ్యులు మానస తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు...





**జమ్మికుంట మే 30 ):** జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని శివాలయం బొమ్మలగుడిలో పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అదే విధంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుంకరి రమేష్ తో పాటు టిపిసిసి కార్యదర్శి సాయిని రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలిగురి సదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, పతకాల అనిల్, బుర్ర కుమార్ గౌడ్, మండ అశోక్, పోతుల శ్రీనివాస్, మాజీ నాయకులు లింగారావు, పిట్టల రమేష్, సలీం, పంజాల అజయ్, మండల నాయకులు దొగ్గల భాస్కర్, తిరుపతి శ్రీనివాస్, మ్యకమల్ల అశోక్, ఎస్సీ సెల్ నాయకులు ప్రభుదాస్, అల్లం చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో ఘనంగా ఐటీ శాఖ మంత్రి జన్మదిన వేడుకలు




**ముత్తారం.మే.30.:** ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కోసి మిఠాయిలు పంచారు.అనంతరం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ మంథని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతున్న శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ నాయకులు, సోషల్ మీడియా ఇన్చార్జులు,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం



**రామగిరి మే 30:-** ఆత్మీయ వీడ్కోలు సమావేశం జియం కార్యాలయంనందు శుక్రవారం ఏర్పాటు చేసిన రామగుండం-త్రీ ఏరియా లోని 132 కె.వి సబ్ స్టేషన్ లో డిజియం గా విధులు నిర్వహిస్తున్న దూప్ సింగ్ మందమర్రి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా రామగుండం -త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం-త్రీ ఏరియా లోని 132 కె వి సబ్ స్టేషన్ లో డిజియం గా పనిచేస్తూ బదిలీ మందమర్రి వెళ్తున్న దూప్ సింగ్ రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో వారు అందించిన సేవలు మరువలేనివని, విధి నిర్వహణలో నీతితో, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారని, ముమ్ముందు అదే పనితీరు కనబరిచి మంచి పేరు సంపాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఎస్వోటు జియం లు యం.రామ్మోహన్, బి.వి. సత్య నారాయణ అధికారులు రాజారెడ్డి, ఐలయ్య, రాజేశ్వరి, షబ్బిరుద్దీన్, పి.డి.సుధాకర్, నాగేశ్వర రావు, సుధాకర్, సునీల్ ప్రసాద్, తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేత



**శంకరపట్నం, మే 30,:** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని తాడికల్, మెట్ పల్లి, మొలంగూర్ గ్రామాలలో శుక్రవారం భూమి పూజ చేసిన అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను మాజీ జెడ్పీటీసీ,టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,గొట్టె మధు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**రామగిరి మే 30:-** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 56 వ జన్మదిన వేడుకలు రామగుండం-త్రీ జీఎం కార్యాలయ ఆవరణలో ( ఐఎన్టియూసి) బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లం శ్రీను మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తూ తనదైన శైలిలో రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం నిర్విరామంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఫిట్ సెక్రటరీ తోట రవికుమార్ మాట్లాడుతూ సింగరేణి యజమాన్యంతో మాట్లాడి కాంట్రాక్ట్ కార్మికులకు5000/- రూపాయల బోనస్ ఇప్పించిన ఘనత శ్రీధర్ బాబు ది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ తోట రవికుమార్, జీఎం కమిటీ మెంబర్ టీ మల్లికా, సెంట్రల్ కమిటీ మెంబర్స్, జ్యోతి, లావణ్య,వేద,మమత, పోచయ్య లు వివిధ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన ఏం.ఎల్. ఏ గడ్డం వినోద్



**బెల్లంపల్లి మే 30.:** బెల్లంపల్లి మండల్ దుబ్బ పల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీ జాడి మహేష్, వారి అల్లుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి జాడి మహేష్ ని వారి కుటుంబాన్ని పరామర్శించిన ఏం ఎల్ ఏ గడ్డం వినోద్ వెంకటస్వామి. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారుకూరి రామచందర్, టీ పీ సి సి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, కాసిపేట్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, దూడం మహేష్ తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిఐటియూ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**యైటింక్లయిన్ కాలని.:** స్థానిక యూనియన్ కార్యాలయంలో శుక్రవారం సిఐటియు యూనియన్ 55వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఉదయం జరిగిన కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి కె. ప్రవీణ్ కుమార్ యూనియన్ జెండా ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా పోరాటాల కొరకే యూనియన్ ఆవిర్భవించిందని అన్నారు. దేశంలో తొలి కార్మిక సంఘంగా ఏఐటియూసీ ఆవిర్భావించిన తర్వాత, సిఐటియూ కార్మిక సంఘం కార్మిక హక్కుల కొరకు పోరాడి అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు. అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మిక సంఘాలను చీల్చి, కార్మికుల మధ్య విచ్ఛిన్నం చేయడానికి అప్పటి ప్రభుత్వాలు వారికి అనుకూలమైన సిద్ధాంతాలతో కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకున్నాయన్నారు. దేశంలో ఎమర్జెన్సీ కాలంలో ఏఐటీయూసీ లోని కొంతమంది నేతలు ఎమర్జెన్సీ ని సమర్థించగా, మరికొంతమంది వ్యతిరేకించారనీ, ఆ పరిణామాలతో కార్మిక సంఘాల మధ్య, కార్మికుల మధ్య అనైక్యత చోటు చేసుకుంటుందని గమనించిన కొంతమంది కార్మిక సంఘం నాయకులు, ఏఐటియూసీ సైతం ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తుందని గమనించి, కార్మికుల ఐక్యత కొరకు మే 30, 1970 సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియూ) ని స్థాపించడం జరిగిందన్నారు. ఇక సిఐటియూ యూనియన్ స్థాపించిన క్రమంలో దేశంలో చలామణిలో ఉన్న అప్పటి సంఘాల నాయకులు సిఐటియూ నాయకులను అవహేళన చేసిన సందర్భంలో రైల్వే సమ్మెలో ప్రభుత్వం ఒత్తిడి మేరకు చాలామంది రైల్వే కార్మిక నాయకులు సమ్మెకు దూరంగా ఉన్న సందర్భంలో అప్పుడే ఆవిర్భావించిన సిఐటియు ఆ రైల్వే కార్మిక సంఘాల నాయకులకు మద్దతుగా నిలిచిందన్నారు. ఇక క్రమ క్రమంగా సింగరేణి కార్మికుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ గా అవతరించిందని ఆయన పేర్కొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు వెంకన్న, వినయ్, ఆర్గనైజర్ కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షులు రాంప్రసాద్, నరసింహ, భూమయ్య, ఫిట్ కార్యదర్శి సారంగం, సహాయక కార్యదర్శులు శ్రావణ్, వినేష్, బాలకృష్ణ, శివకుమార్, లింగయ్య, రాకేష్, సంతోష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డు ప్రామాణికం కాదు

- టీడబ్ల్యూజేఎఫ్ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు
- జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ వివక్ష సరికాదు
- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**ఉమ్మడి కరీంనగర్ మే 30 :** మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులను జర్నలిస్టు అనడానికి ప్రభుత్వం జారీ చేసే అక్రెడిటేషన్ కార్డు ప్రామాణికం కాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. ప్రభుత్వం గుర్తించిన మీడియా సంస్థలు, జర్నలిస్టు యూనియన్లు ఇచ్చే గుర్తింపు కార్డుతో జర్నలిస్టుగా పరిగణించాలని ఆయన సూచించారు. శుక్రవారం జగిత్యాలలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ జిల్లా సభ్యులకు యూనియన్ గుర్తింపు కార్డుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులందరు ఐక్యతతో ఉండాలని, కొంతమంది అక్రిడిటేషన్ కార్డు లేదనే పేరుతో వివక్ష చూపడం సరైంది కాదని, ఇది చట్ట వ్యతిరేకమైన చర్య అని అన్నారు. జర్నలిస్టును గుర్తించడం అంటే భారత ప్రభుత్వం ఆమోదించిన పత్రిక గుర్తింపు కార్డు మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని అన్నారు. అక్రెడిటేషన్ అనేది కేవలం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకంలో భాగంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా అక్రిడిటేషన్ లేదనే పేరుతో జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ అధికారులు, తోటి జర్నలిస్టులు వివక్ష చూపించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది కోసం అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాపితంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులందరికి గుర్తింపు కార్డులిస్తామని, ప్రతి జర్నలిస్టుకు సంఘం అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏ.కిషన్ రెడ్డి, అధ్యక్షుడు ఎన్. జైపాల్, వేములవాడ అధ్యక్షుడు కరుణాకర్, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు రాగం రమేష్, ఆముద లింగారెడ్డి, ఆర్.శ్రీనివాస్, నాయకులు కృష్ణ కుమార్, శ్రీనివాస రావు, చింత గంగాధర్, మహేష్, రోజా, జీవన్, కిషన్ రావు, రాజలింగం, మహేంద్ర నాథ్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# గైర్హాజరు కౌన్సిలింగ్‌కు హాజరైన ఉద్యోగులు

- మీ కుటుంబ సభ్యుల భవిషత్తు కోసం గైర్హాజరు కాకుండా విధులకు హాజరు కావాలి
- భవిష్యత్తులో తమ ప్రవర్తన మారకపోతే తగిన చర్యలు
- ఆర్జీ -త్రీ, ఎపిఎ ఏరియాలో గైర్హాజరు అవుతున్న 282 మంది
- 164 మంది కౌన్సిలింగ్ కు హాజరు
- సక్రమంగా విధులు నిర్వహించండి
- ఆర్జీ-త్రీ, ఎపిఎ జియం కొలిపాక నాగేశ్వరరావు









**రామగిరి మే 30:-** ఉద్యోగులు గైర్హాజరు శాతాన్ని తగ్గించుకొని, సక్రమంగా విధులు నిర్వహించాలని రామగుండం -త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. 2024 సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు 100 మస్టర్లు చేయని వారు ఈ సంవ్సరంలో ఏప్రిల్ నెల వరకు కనీసం 50 పనిదినాలు (మస్టర్లు) కూడా హాజరుకాని ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు సిఎన్ సిఓఎ క్లబ్ నందు శుక్రవారం కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఆర్జీ -త్రీ, ఎపిఎ ఏరియాలో గైర్హాజరు అవుతున్న 282 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్ కు ఆహ్వానించారు. 164 మంది కౌన్సిలింగ్ కు హాజరైనారు. వారికి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. వీరి గైర్హాజరుకు గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. అనారోగ్య సమస్య లు ఉన్న ఉద్యోగులు కంపెనీ అందించే వైద్య సదుపాయాలను ఉపయోగించుకొని సంపూర్ణ ఆరోగ్యం తో విధుల్లో చేరాలని,ఉద్యోగుల గైర్హాజరు కారణంగా మీ కుటుంబ సమస్యలతోపాటు సంస్థ ఉత్పత్తి లక్ష్యాలు సాదించడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, మీ కుటుంబ సభ్యుల భవిషత్తు కోసం గైర్హాజరు కాకుండా విధులకు హాజరు కావాలని జియం కొలిపాక నాగేశ్వరరావు తెలిపారు. అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగాలు పొంది పదోన్నతులు సాధిస్తున్న ఉద్యోగులను ఆదర్శంగా తీసుకోవాలని, విధులకు సక్రమంగా హాజరుకావాలని తెలిపారు. గైర్హాజరు కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు భవిష్యత్తులో తమ ప్రవర్తన మారకపోతే తగిన చర్యలను తీసుకోవాల్సి వస్తుందని సూచించారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి గ్రంధి శ్రీనివాస్, ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బి.వి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, మేనేజర్ జనార్ధన్, డివైపిఎం సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ మతీన్ హుస్సేన్, అన్ని గనుల సంక్షేమ అధికారులు, పిట్ సెక్రటరీలు, అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల విక్రయాలకు ఆధార్ బయోమెట్రిక్ అనుసంధానం

- ఫెర్టిలైజర్ డీలర్లకు కొత్త మిషన్లు



**కాటారం, మే 30 (హైదరాబాద్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్లోని ఫెర్టిలైజర్ దుకాణం యజమానులకు ఈ పాస్ మిషన్ల ద్వారానే ఫెర్టిలైజర్ విక్రయించాలని భూపాలపల్లి జిల్లా టెక్నికల్ ఏడిఏ బాబురావు తెలిపారు. ఈపాస్ మిషన్లో న్యూ సాఫ్ట్వేర్ అప్డేటెడ్ కార్యక్రమాన్ని కాటారం రైతు వేదిక కార్యాలయంలో ప్రారంభించారు. కాటారం డివిజన్లోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మలహర్రావు, పలిమెల, మండలాల్లోని ఫెర్టిలైజర్ డీలర్లతో వ్యవసాయ శాఖ సమావేశం నిర్వహించారు. ఫెర్టిలైజర్ విక్రయాలకు ఆధార్ బయోమెట్రిక్ అనుసంధానంగా అప్డేటెడ్ న్యూ వెర్షన్ సాఫ్ట్వేర్ను డీలర్లు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. పాతం ఈ పాస్ మిషన్లు కలిగిన డీలర్లకు కొత్త మిషన్లు సంబంధిత కంపెనీలు ఇస్తున్నట్లు ఏ డి ఏ బాబురావు తెలిపారు భూపాలపల్లి జిల్లాలో 335 మంది ఎరువుల వ్యాపారస్తులకు 315 మంది ఈ పాస్ మిషన్లు కలిగి ఉన్నట్టు తెలిపారు. మొబైల్ ద్వారా సాఫ్ట్వేర్ చేస్తున్న డీలర్లకు కొత్త మిషన్లు ఇస్తామన్నారు. వ్యవసాయ శాఖ కాటారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా శుక్రవారం వరకు డీలర్లందరూ తప్పకుండా సాఫ్ట్వేర్ను అప్డేట్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా సూపరిండెంట్ శ్రీనివాస్, మహదేవపూర్ ఏడీఏ శ్రీపాల్, కాటారం ఏఓ పూర్ణిమ, మహా ముత్తారం ఏ ఓ అనూష, మహాదేవపూర్ ఏవో సుప్రజ్యోతి, ఆర్ సిఎఫ్ ప్రతినిధులు, ఏ ఈ ఓ లు రాజన్న, అస్మా, మహా ముత్తారం ఏఈఓ శివ కష్ణ కాటారం మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు కవ్వాలశేఖర్, ఉపాధ్యక్షులు కొత్త రాజేందర్ అల్లాడ చందు శేఖర్ కోశాధికారి బచ్చు ప్రభాకర్, మలహార్ మండల శాఖ అధ్యక్షులు సాగర్ రావు, మహాముత్తారం మండల అసోసియేషన్ అధ్యక్షుడు గట్టు సమ్మయ్య, కాటారం డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఫెర్టిలైజర్ దుకాణం యజమానులు పాల్గొన్నారు,



# స్పెషల్ సీమ చింతకాయలు..


## ఎక్కడైనా కనిపిస్తే అసలు వదలకండి.. తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..





సీమచింతతో ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. విటమిన్-సి సమృద్ధిగా ఉన్నందువల్ల సీమ చింతకాయ తింటే శరీరానికి అవసరమైన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. ఇందులో విటమిన్, ఎ, బి, సిలతో పాటు మెగ్నీషియం, ఐరన్ ఇంకా ఇతర పోషకాలు పుష్కలంగా వుంటాయి. సీమ చింతలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. విటమిన్- సి, ఎ, పొటాషియం, ఐరన్ లాంటి అనేకానేక విటమిన్లు, మినరల్స్ ఇందులో ఉన్నాయి. ఇందులోని డైటరీ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచి, ఏకాగ్రతను కలిగించే గుణం వీటిలో వున్నాయి. చీమ చింతకాయలను మధుమేహులు కూడా తగు మోతాదులో తింటే ఏమి కాదంటున్నారు నిపుణులు. సీమ చింతకాయలలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచదు. అలా డయాబెటిస్ ఉన్నవారికీ సీమచింత మంచి ఆహారమే. బరువు తగ్గాలనుకునేవారికి చీమచింతకాయలు మంచి ఆహారం అంటున్నారు. చీమచింతలో క్యాల్షియం నిల్వలున్న కారణంగా ఎముక బలానికి ఉపయోగపడతాయి. మానసిక ఒత్తిడితో బాధపడేవారికి చీమ చింతకాయలు ఔషధంలా పనిచేస్తాయి. మోతాదుకి మించి వీటిని తింటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. సీమ చింతకాయలో విటమిన్-ఎ ఉంటుంది. దీంతో కంటిచూపు మెరుగ్గా ఉండేలా చూస్తుంది. కేలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువ. అలా బరువు తగ్గాలనుకునేవారికి సీమచింత మంచి ప్రత్యామ్నాయం. గర్భిణీలు, బాలింతలు వీటిని తినకుండా వుండటమే మంచిదని చెబుతున్నారు. వగరుగా వుండే చీమచింతకాయలు తింటే గొంతు పట్టుకుంటుంది కనుక వాటిని తినకూడదని చెబుతున్నారు.

## బాదం పప్పు నానబెట్టి తింటే మంచిదా? లేదంటే పచ్చిగా తింటే మంచిదా?



చాలా మందికి రోజూ ఉదయాన్నే నానబెట్టిన బాదంపప్పు తినడం అలవాటు. అయితే బాదంపప్పు నానబెట్టి తింటే మంచిదా.. లేదంటే అలాగే పచ్చిగా తింటే మంచిదా అనే సందేహం కూడా చాలా మందిలో ఉంటుంది. బాదంపప్పు తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. కానీ మీరు సరైన పద్ధతిలో తింటేనే ప్రయోజనాలు పొందవచ్చు. కాబట్టి బాదంపప్పును పచ్చిగా తినాలా? నానబెట్టి ఎలా తినాలా అనే విషయం ఇప్పుడు తెలుసుకుందాం.. బాదంలో విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా బాదంలో కాల్షియం, ఫాస్పరస్ కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి పోషకాలను అందిస్తాయి. బాదం పప్పును ఉదయాన్నే పరగడుపున తీసుకుంటే ప్రయోజనాలు పొందవచ్చు. ఇందుకోసంరాత్రి పడుకునే ముందు కొన్ని బాదంపప్పులను నీళ్లతో వేసి నానబెట్టాలి. తర్వాతవాటిని తొక్క తీసి ఉదయం పూటా ఖాళీ కడుపుతో తినాలి. అలాగే బాదంపప్పును స్నాక్‌గా కూడా తినవచ్చు. పచ్చి వాటి కంటే నానబెట్టిన బాదం శరీరానికి ఎక్కువ మేలు చేస్తుంది. అలాగే బాదం షేక్ చేసి కూడా తాగొచ్చు. కానీ బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బరువు పెరగడానికి దారితీయవచ్చు. అందుకే వీటిని పరిమితంగా మాత్రమే తీసుకోవాలి.నట్‌ఎలర్జీ ఉన్నవారు వాటిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మర్చిపోకూడదు. ఎలర్జీ ఉన్న వారు వీటికి దూరంగా ఉండటం బెటర్.



### కొబ్బరి నీళ్లు ఏ టైమ్‌లో తాగాలి..?

## డాక్టర్లు ఏం చెబుతున్నారంటే





సమ్మర్ సీజన్‌లో ఇష్టమైన పండ్లు తింటే ఆ మజాయే వేరు. మామిడి పండ్లు, ముంజలను తినడానికి చాలామంది ఇష్టం చూపుతారు. అయితే వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం కూడా. అందుకే బాడీని కూల్ చేసే వాటిని తీసుకోవాలి. అందులో మొదటిది కొబ్బరినీళ్లు. ఒక కొబ్బరి బోండం నీళ్లు తాగితే రోజంతా హుషారుగా ఉండవచ్చు. అదే సమయంలో బాడీని కూల్ చేస్తుంది కూడా. కొబ్బరి నీళ్లలో కాల్షియం, మాంగనీస్ లాంటివి ఉంటాయి. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు తాగడం వల్ల అనేక రకాల బెనిఫిట్స్ ఉన్నాయి. అయితే చాలామంది సమయ పాలన లేకుండా కొబ్బరి నీళ్లు తాగుతుంటాయి. అయితే సమయంలో తాగడం అనేది కూడా తెలుసుకోవాలి. కొబ్బరినీళ్లు ఏ సమయంలో తాగాలి అనే ప్రశ్న చాలమంది ఉంది. కొంతమంది ఖాళీ కడుపుతో తీసుకుంటే.. మరికొందరు మధ్యాహ్నం తాగడం మంచిదని భావిస్తుంటారు. ఈ విషయమై జైపూర్‌కు చెందిన డైటీషియన్ మాట్లాడుతూ భోజనంతో లేదా తర్వాత అసలు తాగకూడు. గుండెల్లో మంట సమస్య ఉన్నవారు ఖాళీ కడుపుతో కొబ్బరి నీటిని తాగాలి. అయితే, ఖాళీ కడుపుతో ఈ హెల్తీ డ్రింక్ తాగడం వల్ల అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. ఉదయాన్నే తాగడం వల్ల జీవక్రియ పెరుగుతుంది. అంతేకాదు బరువును తగ్గిస్తుంది కూడా. కడుపు ఆరోగ్యంగా ఉంటే శరీరం అనేక వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యల నుండి రక్షించబడుతుంది. అయితే సమస్యలతో భాధపడేవారు నిపుణుల సలహా మేరకు మధ్యాహ్నం కూడా తాగవచ్చు. సమ్మర్ సీజన్ కాబట్టి కొబ్బరి నీరు తీసుకోవడం ముఖ్యం. కానీ కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇది అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది కాబట్టి మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం పెరుగుతుంది. అలాంటివారు డాక్టర్ల సలహా తీసుకోవాల్సి ఉంటుంది.

## ఆరోగ్యానికి మేలు చేసే సోంపు షర్బత్..

### శరీర ఉష్ణోగ్రతను ఐసులా కరిగించే సూపర్ డ్రింక్ మీ కోసం..





ఎండ వేడిమి రోజురోజుకూ పెరుగుతోంది. ఏసీలు, కూలర్లు, శీతల పానీయాల వినియోగం పెరిగింది. ఐస్‌క్రీమ్‌ల నుండి స్మూతీస్ వరకు, లస్సీ నుండి ఇంట్లో తయారుచేసిన నిమ్మరసం, మజ్జిగ వరకు అందరూ ఆరోగ్యకరమైన, శరీరానికి చలువ చేసే ఆహారాన్ని కోరుకుంటున్నారు.. బాటిల్, రిఫ్రిజిరేటెడ్ పానీయాలు కెమికల్ ఆధారంగా తయారు చేస్తారు. కాబట్టి అవి వాటి ప్రత్యేక రుచిని కలిగి ఉంటాయి. కానీ, ఇంట్లో తయారుచేసిన జ్యూస్‌లు మరింత రుచిని కలిగి ఉంటాయి. అలాంటిదే వేసవిలో మనకు చలువు చేసే ఒక పానీయం ఉంది. ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోగల ఈ షర్బత్ ఎండవేడిమి, మంటను తగ్గించి మిమ్మల్నీ కూల్‌గా ఉంచుతుంది. అదేంటో ఇక్కడ తెలుసుకుందాం. సాధారణంగా మనమందరం సోంపును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తాము. చాలా మంది దీనిని వివిధ డెజర్ట్‌లకు కూడా కలుపుతారు. సోంపు షర్బత్ అనేది ప్రజలందరికీ ఎంతగానో నచ్చే చల్లని జ్యూస్. ఇది సాధారణంగా పసుపు రంగులో ఉంటుంది. దాని ప్రత్యేకమైన రుచి, వాసనకు పేరుగాంచింది. ఇది వేసవిలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని తయారు చేయడానికి ఎక్కువ శ్రమపడాల్సిన అవసరం కూడా ఉండదు. ఇది శరీరంలోని వేడి నుండి ఉపశమనాన్ని అందజేయడమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. సోంపు షర్బత్‌ను తయారు చేయడానికి ప్రధాన పదార్థాలు సోంపు గింజలు, నిమ్మకాయ రసం, చక్కెర, నీరు. ఇకపోతే, ముందుగా ఈ సోంపు ఆరోగ్య ప్రయోజనాలను పరిశీలించినట్టయితే.. 1. జీర్ణక్రియలో.. ఇది జీర్ణక్రియను ప్రోత్సహించడానికి వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరచడానికి సహాయపడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడే లక్షణాలను కలిగి ఉన్నాయి. ఇవి జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఇవి మంచి జీర్ణక్రియకు సహాయపడతాయి. అందుకే మనం ఎప్పుడు హోటల్ కి డిన్నర్ కి వెళితే భోజనం అయ్యాక సోంపు అందిస్తారు. 2 . ఫ్రెషెన్స్ బ్రీత్ .. యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉన్నాయి. దీని కారణంగా సోంపు నమలడం వల్ల శ్వాసను తాజాగా ఉంచుతుంది. ఇది లాలాజల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది నోటిలోని బ్యాక్టీరియాను తొలగించేందుకు సహాయపడుతుంది. 3. మలబద్ధకం కోసం ప్రయోజనకరమైన.. సోంపు తేలికపాటి భేదిమందు లక్షణాలను కలిగి ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది ప్రేగు కదలికను ప్రేరేపిస్తుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనాన్ని అందించడంలో సహాయ పడుతుంది. 4. కడుపులో మంటను తగ్గిస్తుంది.. కడుపులో గ్యాస్‌ను తొలగించడంలో సహాయపడే కార్మినేటివ్ లక్షణాలను కలిగి ఉంటుంది. జీర్ణాశయంలోని కండరాలను సడలించడం, గ్యాస్ ఉత్పత్తిని తగ్గించడం ద్వారా ఉబ్బరం, కడుపులో అసౌకర్యాన్ని తగ్గించడంలో సోంపు బాగా సహాయపడుతుంది. 5. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు.. సోంపు శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్తం చేయడంలో సహాయపడే ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్స్ వంటి యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇది మంటను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. మీరు క్రమం తప్పకుండా సోంపును తీసుకుంటే అది మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. సోంపుతో షర్బత్ తయారీకి కావాల్సిన పదార్థాలు, ఎలా తయారు చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. 2 టేబుల్ స్పూన్లు సోంపు 1/2 కప్పు చక్కెర మీరు కావాలంటే చక్కెరకు బదులుగా తేనెను కూడా ఉపయోగించవచ్చు. 1 నిమ్మకాయ రసం 1 లీటరు నీరు తాజా పుదీనా ఆకులు మరింత రుచి కోసం, రోజ్ వాటర్ ను కొద్దిగా కలుపుకోవచ్చు. సోంపు షర్బత్ ఆరోగ్య ప్రయోజనాలు: సోంపు షర్బత్ జీవక్రియను పెంచి, కొవ్వు కరుగుటకు సహాయపడుతుంది. శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరిగి, డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. సోంపు షర్బత్ చల్లగా ఉండటం వల్ల శరీరాన్ని చల్లబరుస్తుంది. డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. తిన్న తర్వాత తీసుకుంటే, నోటి దుర్వాసనను తొలగిస్తుంది. సోంపు గింజల్లో యాంటి బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధించి, నోటి దుర్వాసనను తొలగిస్తాయి. సోంపు షర్బత్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఏదైనా సరే మోతాదుకు మించి తీసుకోవటం మంచిది కాదు.

## ఈ ఐదుగురు మెంతులకు దూరంగా ఉండాలి.. లేకుంటే ప్రమాదమే..!



అనేక ఆరోగ్య సమస్యలను అధిగమించడానికి, అద్భుతమైన ప్రయోజనాలను పొందడానికి మెంతి గింజలను తీసుకుంటారు. మెంతి గింజల వల్ల కలిగే ప్రయోజనాల గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అయితే ఆహారం రుచిని పెంచేందుకు ఈ గింజలను రకరకాలుగా ఉపయోగిస్తాం. మెంతి గింజలను సాధారణంగా ఔషధంగా లేదా ఆహారంతో తీసుకుంటారు. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి. కానీ కొంతమంది మెంతి గింజలను తీసుకోవడం ద్వారా సమస్యలను ఎదుర్కోవచ్చు. మీ శరీరంలో కింద పేర్కొన్న కొన్ని సమస్యలు ఉంటే, మీరు మెంతులు తినకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మెంతులను ఎవరు తీసుకోకూడదు డయాబెటిస్: మెంతి గింజలు చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి. అయితే కొన్ని సందర్భాల్లో దీని వినియోగం మధుమేహాన్ని మరింత పెంచే అవకాశం ఉంది. మధుమేహ రోగులు మెంతి గింజలను తీసుకునే ముందు వారి వైద్యుడిని సంప్రదించాలి. అలర్జీ: కొందరికి మెంతి గింజల వల్ల అలర్జీ రావచ్చు. అందువల్ల మీరు మెంతులు వైద్యపరమైన ప్రతిచర్య ఏదైనా సూచనను కలిగి ఉంటే, మీరు దానిని నివారించాలి. అల్సర్: మెంతుల వినియోగం అల్సర్ రోగులకు హానికరం. ఈ రోగులు మెంతి గింజలను తీసుకోవడం ద్వారా సమస్యలను ఎదుర్కొంటారు. హార్మోన్ల అసమతుల్యత: కొన్ని సందర్భాల్లో మెంతి గింజల అధిక వినియోగం హార్మోన్ల స్థాయిలను భంగం చేస్తుంది. అందుకే హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు ఉన్న వ్యక్తులు మెంతి గింజలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. శరీర ఉష్ణోగ్రత అసమతుల్యత: కొంతమందికి మెంతులను తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతలో అసమతుల్యత ఏర్పడవచ్చు. ఇది శారీరక సమస్యలను కలిగిస్తుంది. ఈ సమస్యలన్నీ ప్రతి వ్యక్తికి రావని గమనించండి. అయితే మీకు ఈ సమస్యలు ఏవైనా ఉంటే మీరు మెంతి గింజలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

# స్పోర్ట్స్

# ముంబై మహాన్.. ఎలిమినేటర్‌లో గుజరాత్‌పై అద్భుత విజయం

అర్ధసెంచరీతో రాణించిన రోహిత్‌శర్మ
సాయి సుదర్శన్ ఒంటరి పోరాటం వృథా

మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ సత్తాచాటింది. తాము మనసు పెట్టి ఆడితే ఎంతటి ప్రత్యర్థి అయినా బలాదూర్ అంటూ చేతల్లో చూపెట్టింది. కీలకమైన ఎలిమినేటర్‌లో గుజరాత్ టైటాన్స్‌ను మట్టికరిపిస్తూ ముంబై క్వాలిఫర్-2లోకి దూసుకెళ్లింది. రోహిత్‌శర్మ ధనాధన్ అర్ధసెంచరీకి తోడు బెయిర్‌స్టో, సూర్యకుమార్ మెరుపులతో భారీ స్కోరు అందుకున్న ముంబై..గుజరాత్‌ను కట్టడి చేయడంలో సఫలమైంది. లక్ష్యఛేదనలో సాయి సుదర్శన్ సూపర్ అర్ధసెంచరీతో ఒంటరిపోరాటం చేసినా జట్టు గెలుపు తీరాలకు చేరలేకపోయింది. సమిష్టి బౌలింగ్‌తో గుజరాత్ నడ్డివిరుస్తూ ముంబై విజయకేతనం ఎగురవేసింది. ముల్లాన్‌పూర్: ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ ముందంజ వేయగా, గుజరాత్ టైటన్స్ తమ పోరాటాన్ని ముగించింది. శుక్రవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై 20 పరుగుల తేడాతో గుజరాత్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. తొలుత రోహిత్‌శర్మ(50 బంతుల్లో 81, 9ఫోర్లు, 4సిక్స్‌లు) అర్ధసెంచరీతో కదంతొక్కగా, బెయిర్‌స్టో(47), సూర్యకుమార్(33), తిలక్‌శర్మ(25) రాణించడంతో ముంబై 20 ఓవర్లలో 228/5 స్కోరు చేసింది. ప్రసిద్ధ్ కృష్ణ(2/53), సాయికిషోర్(2/42) రెండేసి వికెట్లు తీశారు. ఆ తర్వాత ఛేదనకు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 208/6 స్కోరుకు పరిమితమైంది. సాయి సుదర్శన్(49 బంతుల్లో 80, 10ఫోర్లు, సిక్స్) ఒంటరిపోరాటం చేయగా, సుందర్(48) ఆకట్టుకున్నాడు. బౌల్ట్ (2/56) రెండు వికెట్లు తీయగా, బుమ్రా, గ్లీసన్, సాంట్నర్, అశ్వని ఒక్కో



వికెట్ తీశారు. సుదర్శన్ పోరాడినా: నిర్దేశిత లక్ష్యఛేదనలో గుజరాత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(1)ను బౌల్ట్ తన తొలి ఓవర్‌లోనే వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. బౌల్ట్ స్వింగ్‌ను సరిగ్గా అర్థం చేసుకోని గిల్ తన ఔట్‌పై డీఆర్ఎస్‌కు వెళ్లినా ప్రయోజనం లేకపోయింది. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కుశాల్ మెండిస్(20)..సాయి సుదర్శన్‌కు చక్కని సహకారం అందించాడు. ముంబై బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ వీరిద్దరు స్కోరుబోర్డుకు కీలకపరుగులు జతచేయడంతో పవర్‌ప్లే ముగిసే సరికి గుజరాత్ 66 పరుగులు చేసింది. లీగ్‌లో సూపర్‌ఫామ్‌మీదున్న సుదర్శన్ ముంబైపై తన తఢాకా చూపెట్టాడు. ఏ బౌలర్‌ను విడిచిపెట్టని సుదర్శన్ మరోమారు అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. కుశాల్ ఔటైనా..సుందర్‌తో కలిసి సుదర్శన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. వీరిద్దరు ముంబై బౌలర్లను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొంటూ లక్ష్యం వైపు సాఫీగా సాగారు. అయితే బౌలింగ్ మార్పుగా వచ్చిన బుమ్రా..సుందర్‌ను ఔట్ చేయడంతో మ్యాచ్ స్వరూపం మారిపోయింది. ఆ తర్వాత స్వీప్ షాట్ ఆడబోయిన సుదర్శన్ వికెట్ ఇచ్చుకోగా, రూథర్‌ఫర్డ్(24), తెవాటియా(16 నాటౌట్), షారుఖ్‌ఖాన్(13) స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయారు. ఆఖరి ఓవర్‌లో గుజరాత్ విజయానికి 24 పరుగులు అవసరమైన స్థితిలో 3 పరుగులే చేసి ఓటమి వైపు నిలిచింది.

**రోహిత్ ధమాకా**

గుజరాత్‌తో ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా టాస్ గెలిచిన వెంటనే బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ప్రత్యర్థి ముందు భారీ లక్ష్యాన్ని నిర్దేశించి బౌలింగ్‌తో కట్టుదిట్టం చేస్తామన్న ఉద్దేశంతో ముంబై ముందుకు సాగింది. కెప్టెన్ అంచనాలకు తగ్గట్టు గానే ఓపెనర్లు రోహిత్‌శర్మ, జానీ బెయిర్‌స్టో జట్టుకు మెరుగైన శుభారంభాన్ని అందించారు. గత కొన్ని మ్యాచ్‌ల నుంచి బౌలింగ్‌లో తీవ్రంగా తడబడుతున్న గుజరాత్..ముంబైతో పోరులోనే అదే ఒరవడి కొనసాగించింది. దీనికి తోడు పేలవ ఫీల్డింగ్‌తో ఆ జట్టు ఆదిలోనే మూల్యం చెల్లించుకుంది. ప్రసిద్ధ్ కృష్ణ వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో 3 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రోహిత్‌శర్మ కొట్టిన షాట్‌ను బౌండరీ వద్ద కొట్జె విడిచిపెట్టడంతో బతికిపోయాడు. సిరాజ్ వేసిన మరుసటి ఓవర్‌లోనూ రోహిత్‌కు లైఫ్ దక్కింది. 12 పరుగుల వద్ద రోహిత్ ఇచ్చిన క్యాచ్‌ను వికెట్‌కీపర్ కుశాల్ మెండిస్ విడిచిపెట్టడంతో ముంబై ఊపిరి పీల్చుకుంది. ప్రసిద్ధ్ 4వ ఓవర్‌లో బెయిర్‌స్టో మూడు సిక్స్‌లు, రెండు ఫోర్లతో 26 పరుగులు పిండుకున్నాడు. రికల్టన్ స్థానంలో జట్టులోకి వచ్చిన బెయిర్‌స్టో తన విలువ చాటుకున్నాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన సాయికిషోర్‌ను రోహిత్ 6, 4, 6 కొట్టడంతో 14 పరుగులు వచ్చాయి. దీంతో ప్లేఆఫ్స్ ముగిసేసరికి ముంబై 79 పరుగులు చేసింది. సాయికిషోర్ బౌలింగ్‌లో సూర్యకుమార్ ఔటైనా 14 ఓవర్లు ముగిసే సరికి ముంబై 150 పరుగుల మార్క్ అందుకుంది. ఈ జోరు చూస్తే ముంబైకు భారీ స్కోరు సాధ్యమనుకున్న తరుణంలో రోహిత్ ఔటయ్యాడు. తిలక్‌వర్మ(25) ఎక్కువసేపు క్రీజులో నిలదొక్కుకోలేకపోయాడు. 19వ ఓవర్‌లో 200 మార్క్ అందుకున్న ముంబైకి కొట్జె వేసిన 20వ ఓవర్‌లో హార్దిక్ మూడు సిక్స్‌లతో 228 స్కోరు చేరుకుంది.

# కొనసాగుతున్న పంత్ వైఫల్యాల బాట

లక్నో సూపర్ జెయింట్స్ పరాజయాల పరంపరం కొనసాగుతోంది. వరుసగా మూడు మ్యాచ్ ల్లో ఓడిపోయి, పరాజయాల హ్యాట్రిక్ నమోదు చేసింది. ఆదివారం డబుల్ హెడర్ లో భాగంగా పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 37 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. అయితే ఈ మ్యాచ్ లో జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ అంచనాలకు తగినట్లుగా రాణించలేకపోయాడు. 237 పరుగుల టార్గెట్ ఛేదించేందుకు బరిలోకి దిగిన లక్నోకు శుభారంభం దక్కలేదు. 71 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ముఖ్యంగా భారీ ఛేదనలో లక్నోను ఆదుకోవడంలో పంత్ విఫలమయ్యాడు. కేవలం 17 పరుగులు మాత్రమే చేసి విఫలమయ్యాడు. అతను ఔటైన విధానంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధ్యతారాహిత్యంగా ఆడి, వికెట్ పారేసుకున్నాడు. ఈ సందర్భంగా జట్టు ఓనర్ సంజీవ్ గోయెంకా హావభావాలపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. దీనిపై తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో హోరెత్తిస్తున్నారు. గతేడాది ఢిల్లీ క్యాపిటల్స్ కు నాయకత్వం వహించిన పంత్.. ఈ ఏడాది నుంచి లక్నోకు సారథ్యం వహిస్తున్నాడు. రూ.27 కోట్ల భారీ ధరకు అతడిని కొనుగోలు చేసిన లక్నో యాజమాన్యం.. పంత్ ఆటతీరుపై నిరాశ జనకంగా ఉంది. ఈ సీజన్ లో 11 మ్యాచ్ లాడిన పంత్.. 10 ఇన్నింగ్స్ ల్లో బరిలోకి దిగాడు. ఇందులో కేవలం 128 పరుగులు చేసి నిరాశ పర్చాడు. చెన్నై సూపర్ కింగ్స్ పై మాత్రం 63 పరుగులతో రాణించాడు. ఈ సీజన్ లో కేవలం 12 సగటు, వందలోపు స్ట్రైక్ రేట్ తో నిరాశపర్చాడు. కీలకమైన పంజాబ్ తో మ్యాచ్ లోనూ విఫలమయ్యాడు. ధర్మశాలలో పంజాబ్ తో జరిగిన మ్యాచ్ లో లక్నో అన్ని రంగాల్లో విఫలమైంది. ఫస్ట్ బౌలర్లు తేలిపోవడంతో 236 పరుగులను లక్నో సమర్పించుకుంది. సరైన లైన్ అండ్ లెంగ్త్ లేకపోవడంతోపాటు గాడి తప్పిన బౌలింగ్ ను పంజాబ్ బ్యాటర్లు పండుగ చేసుకున్నారు. ఇక బ్యాటింగ్ లో టాపార్డర్ ఘోరంగా విఫలమవడం జట్టు అవకాశాలను దెబ్బ తీసింది. పంత్ కూడా నిర్లక్ష్యంగా ఆడటంతో జట్టుకు ఓటమి తప్పలేదు. ఇక పేలవమైన ఫీల్డింగ్ తో పలు క్యాచ్ లను జారవిడవడం కూడా లక్నోకు శాపంగా మారింది. ఇక ఈ సీజన్ లో మిగిలిన మూడు మ్యాచ్ ల్లోనూ గెలిస్తే తప్ప, లక్నో ప్లే ఆఫ్స్ కు చేరుకునే అవకాశం లేదు. తన చివరి మూడు మ్యాచ్ లను ఆర్సీబీ, జీటీ, సన్ రైజర్స్ హైదరాబాద్ లతో లక్నో ఆడనుంది. ప్రస్తుతం 10 పాయింట్లతో లక్నో సూపర్ జెయింట్స్ ఏడో స్థానంలో ఉంది.



# వన్డే చరిత్రలో ఇంగ్లాండ్ అరుదైన ఘనత

అంతర్జాతీయ వన్డే క్రికెట్? చరిత్రలో ఇంగ్లాండ్ చరిత్ర సృష్టించింది. సొంత గడ్డపై వెస్టిండీస్?తో జరుగుతున్న వన్డే సిరీస్?లో ఇంగ్లాండ్ అరుదైన ఘనత సాధించింది. గురువారం బర్మింగ్?హామ్? వేదికగా విండీస్?తో తొలి మ్యాచ్? జరిగింది. ఈ మ్యాచ్?లో వెస్టిండీస్?పై ఇంగ్లాండ్? 238 పరుగులు తేడాతో భారీ విజయం నమోదు చేసింది. ఈ మ్యాచ్?లో టాస్ ఓడి బ్యాటింగ్?కు దిగిన ఇంగ్లాండ్ ఆకాశమే హద్దుగా చెలరేగింది. బ్యాటర్లు ఎడాబెడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఫలితంగా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 400 పరుగుల భారీ స్కోర్ సాధించింది. బెన్? డకెట్ (60 పరుగులు), జో రూట్ (57 పరుగులు), హ్యారీ బ్రూక్ (58 పరుగులు), జకబ్ బెథెల్ (82 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. జెమ్మీ స్మిత్ (37), విల్ జాక్స్ (39) రాణించారు. అయితే ఇక్కడ గమనించాల్సి ఏంటంటే ఇంగ్లాండ్ జట్టులో ఏ ఒక్క బ్యాటర్ కూడా 100 పరుగుల మార్క్ అందుకోలేదు. ఇలా ఇన్నింగ్స్?లో ఒక్క సెంచరీ నమోదు చేయకుండా, 400 పరుగుల మార్క్ అందుకోవడం వన్డే చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. అలాగే ఈ మ్యాచ్?లో ఏకంగా ఏడుగురు ప్లేయర్లు 30ం స్కోర్ సాధించారు. సింగిల్ జట్టులో ఏడుగురు 30 పరుగులు దాటడం కూడా ఇదే తొలిసారి. ఇలా విండీస్?తో తొలి మ్యాచ్?లోనే ఇంగ్లాండ్? రెండు వరల్డ్? రికార్డ్?లు ఖాతాలో వేసుకుంది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, 401 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిగిన విండీస్ తేలిపోయింది. ఇంగ్లాండ్ బౌలర్ల దెబ్బకు 26.2 ఓవర్లలోనే 162 పరుగులు ఆలౌటైంది. దీంతో ఇంగ్లాండ్ 238 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. జిమ్మి ఓవర్టన్, షకీబ్ మహ్మద్ తలో 3, ఆదిల్ రషీద్ 2, కార్స్, బెథెల్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ విజయంతో ఇంగ్లాండ్ మూడు వన్డేల సిరీస్?లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇక రెండు జట్ల మధ్య రెండో వన్డే కార్డిఫ్ వేదికగా జూన్ 1న జరగనుంది. అంతర్జాతీయ వన్డే క్రికెట్? చరిత్రలో ఇంగ్లాండ్ చరిత్ర సృష్టించింది. సొంత గడ్డపై వెస్టిండీస్?తో జరుగుతున్న వన్డే సిరీస్?లో ఇంగ్లాండ్ అరుదైన ఘనత సాధించింది. గురువారం బర్మింగ్?హామ్? వేదికగా విండీస్?తో తొలి మ్యాచ్? జరిగింది. ఈ మ్యాచ్?లో వెస్టిండీస్?పై ఇంగ్లాండ్? 238 పరుగులు తేడాతో భారీ విజయం నమోదు చేసింది. ఈక్రమంలోనే ఇంగ్లాండ్ రెండు వరల్డ్? రికార్డ్?లు సాధించింది. ఈ మ్యాచ్?లో టాస్ ఓడి బ్యాటింగ్?కు దిగిన ఇంగ్లాండ్ ఆకాశమే హద్దుగా చెలరేగింది. బ్యాటర్లు ఎడాబెడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఫలితంగా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 400 పరుగుల భారీ స్కోర్ సాధించింది. బెన్? డకెట్ (60 పరుగులు), జో రూట్ (57 పరుగులు), హ్యారీ బ్రూక్ (58 పరుగులు), జకబ్ బెథెల్ (82 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. జెమ్మీ స్మిత్ (37), విల్ జాక్స్ (39) రాణించారు. అయితే ఇక్కడ గమనించాల్సి ఏంటంటే ఇంగ్లాండ్ జట్టులో ఏ ఒక్క బ్యాటర్ కూడా 100 పరుగుల మార్క్ అందుకోలేదు. ఇలా ఇన్నింగ్స్?లో ఒక్క సెంచరీ నమోదు చేయకుండా, 400 పరుగుల మార్క్ అందుకోవడం వన్డే చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. అలాగే ఈ మ్యాచ్?లో ఏకంగా ఏడుగురు ప్లేయర్లు 30ం స్కోర్ సాధించారు. సింగిల్ జట్టులో ఏడుగురు 30 పరుగులు దాటడం కూడా ఇదే తొలిసారి. ఇలా విండీస్?తో తొలి మ్యాచ్?లోనే ఇంగ్లాండ్? రెండు వరల్డ్? రికార్డ్?లు ఖాతాలో వేసుకుంది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, 401 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిగిన విండీస్ తేలిపోయింది. ఇంగ్లాండ్ బౌలర్ల దెబ్బకు 26.2 ఓవర్లలోనే 162 పరుగులు ఆలౌటైంది. దీంతో ఇంగ్లాండ్ 238 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. జిమ్మి ఓవర్టన్, షకీబ్ మహ్మద్ తలో 3, ఆదిల్ రషీద్ 2, కార్స్, బెథెల్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ విజయంతో ఇంగ్లాండ్ మూడు వన్డేల

# వన్డేల్లో 124 రేటింగ్ పాయింట్లతో భారత్ అగ్రస్థానం

## టెస్టుల్లో ఆసీస్ దే పై చేయి!

## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ జోరు



అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజా వార్షిక ర్యాంకింగ్స్ ప్రకారం భారతదేశం, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు అన్ని ఫార్మాట్లలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. మే 2024 నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లను 100 శాతం బేస్‌గా తీసుకుని, గత రెండు సంవత్సరాల మ్యాచ్‌లను 50 శాతం విలువతో లెక్కించి విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ టీ20, వన్డే ఫార్మాట్లలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఆస్ట్రేలియా తన సింహాసనాన్ని మళ్లీ కైవసం చేసుకుంది. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ విజేత అయిన ఆస్ట్రేలియా 126 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ ఫార్మాట్‌లో నంబర్ వన్ జట్టుగా ఉంది. ఇది రెండవ స్థానంలో ఉన్న ఇంగ్లాండ్‌పై 13 పాయింట్ల ఆధిక్యం. ఇక ఈ ఏడాది ఆస్ట్రేలియాతో ఫైనల్‌లో తలపడనున్న దక్షిణాఫ్రికా 111 పాయింట్లతో మూడవ స్థానంలో ఉండగా, భారత్ నాల్గవ స్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఐర్లాండ్ జట్లు వరుసగా టాప్ 10లో స్థానం పొందాయి. ఇక వన్డేల్లో భారత్ 124 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా (రెండు జట్లు 109 పాయింట్లు) భారత్‌కు వెనుకంజలో ఉన్నా, శ్రీలంక, పాకిస్తాన్ (104 పాయింట్లు) కూడా పోటీగా నిలుస్తున్నాయి. ఈ జాబితాలో దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ వంటి జట్లు దిగువ స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా టీ20 ఫార్మాట్‌లోనూ భారత్ తన ఆధిపత్యాన్ని మరింత బలంగా చూపించింది. ఇటీవలే టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు 271 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ ఉన్నారు. దక్షిణాఫ్రికా, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వరుసగా ఆరెవ నుండి పదవ స్థానాల్లో ఉన్నాయి. ఈ ర్యాంకింగ్స్ చూస్తే, భారత్ తన పరాక్రమాన్ని పరిపూర్ణంగా ప్రదర్శించడమే కాక, భవిష్యత్తులో కూడా అన్ని ఫార్మాట్లలో ప్రభావాన్ని కొనసాగించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టంగా తెలుస్తోంది. ఈ ర్యాంకింగ్స్ భారత్‌కు విశ్వాసాన్ని అందించడమే కాక, రాబోయే టోర్నమెంట్లకు సన్నద్ధమవ్వడానికి మోటివేషన్‌ను కూడా ఇస్తున్నాయి. టీ20 వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలకు ముందు, భారత్ అన్ని ఫార్మాట్లలో టాప్ ర్యాంక్‌ను కొనసాగించడమే కాక, యువతరం ఆటగాళ్లను బలోపేతం చేయడంపై కూడా దృష్టి పెట్టనుంది. బీసీసీఐ వ్యూహాత్మకంగా స్క్వాడ్‌ను రొటేట్ చేస్తూ, అనుభవం, యువ శక్తికి సమతౌల్యాన్ని తీసుకువచ్చే దిశగా ముందుకు సాగుతోంది. ఇదే ధోరణిలో కొనసాగితే, భారత్ అంతర్జాతీయ క్రికెట్‌లో గల గ్లోబల్ డామినెన్స్‌ను మరింత పటిష్టం చేసే అవకాశముంది.



# బుమ్రా వైస్ కెప్టెన్సీ బాధ్యతల తొలగింపు!

ఐపీఎల్ తర్వాత టీమ్ఇండియా జూన్?లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్?లో ఆతిథ్య జట్టుతో భారత్ ఐదు మ్యాచ్?ల టెస్టు సిరీస్ ఆడనుంది. జూన్ 20- ఆగస్టు 04 వరకు పర్యటన సాగనుంది. అయితే ప్రస్తుతం టీమ్ఇండియా టెస్టు జట్టుకు సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ కెప్టెన్?గా వ్యవహరిస్తుండగా, స్టార్ పేసర్ బుమ్రా వైస్ కెప్టెన్?గా ఉన్నాడు. అయితే ఈ టెస్టు సిరీస్?కు బుమ్రాను వైస్ కెప్టెన్? హోదా నుంది తప్పించే ఛాన్స్ ఉన్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. గత కొంతకాలంగా బుమ్రా గాయాల బారిన పడుతున్నాడు. ప్రస్తుతం బుమ్రా ఫిట్?నెస్ పరంగా వరుసగా ఐదు టెస్టు మ్యాచ్?ల్లో బుమ్రా ఆడడం కష్టమేనని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బుమ్రా రెండు లేదా మూడు మ్యాచ్?లు ఆడే ఛాన్స్ ఉన్నట్లు తెలిసింది. దీంతో మిగిలిన టెస్టులకు బుమ్రా బెంచ్?కే పరిమితం కావొచ్చు. అందుకే సిరీస్ మధ్యలో వైదొలిగే ప్లేయర్?కు కాకుండా అన్ని మ్యాచ్?లు ఆడగలిగే మరో ప్లేయర్?కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని మేనేజ్?మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ఈ అంశాన్ని పరిశీస్తున్నాడట. తాత్కాలికంగా కాకుండా సుదీర్ఘ కాలం జట్టుకో కొనసాగే ప్లేయర్?నే వైస్?గా ఎంపిక చేయాలని భావిస్తున్నాడని టాక్. ఈ క్రమంలో యంగ్ ప్లేయర్ శుభ్?మన్ గిల్?కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నట్లు క్రీడా వర్గాల్లో ప్రచారం సాగుతోంది. 'బుమ్రా ఐదు టెస్టులు ఆడే ఛాన్స్? లేదు. అందుకే ఆయా మ్యాచ్‌లకు ఒక్కొక్క ప్లేయర్?ను వైస్?గా నియమించడం కుదరదు. అందుకే ఐదు టెస్టు మ్యాచ్‌లు ఆడే ప్లేయర్?కే వైస్ కెప్టెన్సీ బాధ్యత ఇవ్వాలని అనుకుంటున్నాం' అని బీసీసీఐ మెంబర్ ఒకరు పేర్కొన్నట్లు వార్తలు వస్తున్నాయి. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ గైర్హాజరీలో బుమ్రా మూడు టెస్టులకు కెప్టెన్?గా వ్యవహరించాడు. 2022లో తొలిసారి ఇంగ్లాండ్?పై టెస్టు మ్యాచ్?లో జట్టును నడిపించాడు. ఈ మ్యాచ్?లో టీమ్ఇండియా ఓడింది. ఇక గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో తొలి, ఐదో మ్యాచ్?కు కెప్టెన్సీ చేశాడు. ఇందులో ఫస్ట్ టెస్టులో నెగ్గగా, ఐదో మ్యాచ్?లో భారత్ ఓడింది.

# సీఎస్‌కే వదిలేసే ఆటగాళ్ల జాబితా సిద్ధం

ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) తీవ్రంగా నిరాశపరిచింది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన సీఎస్‌కే లీగ్ దశలోనే ఇంటి ముఖం పట్టింది. భారీ విజయంతో ఈ సీజన్‌ను ప్రారంభించిన సీఎస్‌కే ఆ తర్వాత వరుస పరాజయాలతో చతికిల పడింది. 14 మ్యాచ్‌ల్లో 4 మ్యాచ్‌లు మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఐపీఎల్ చరిత్రలోనే వరుసగా రెండు సీజన్లలో ప్లే ఆఫ్స్ సీఎస్‌కే ప్లే ఆఫ్స్ చేరకపోవడం ఇదే తొలిసారి. బ్యాటింగ్ వైఫల్యంతో పాటు గాయాల బెడద ఆ జట్టు విజయవకాశాలను దెబ్బతీసింది. ముఖ్యంగా రవిచంద్రన్ అశ్విన్, రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, విజయ్ శంకర్‌తో పాటు ధోనీ వైఫల్యం సీఎస్‌కే కొంపముంచింది. కెప్టెన్ రజత్ పటీదార్ గాయంతో టోర్నీకి దూరమవ్వడం కూడా సీఎస్‌కేకు నష్టం చేసింది. ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో సీఎస్‌కే జట్టులో భారీ మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా నలుగురి ఆటగాళ్లను వదిలేసే అవకాశం ఉంది. ధోనీ రిటైర్మెంట్ ప్రకటిస్తే అతను కూడా జట్టుకు దూరం కానున్నాడు. రిటైర్మెంట్‌పై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, మరో ఐదు నెలల తర్వాత తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని ధోనీ చెప్పాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రాహుల్ త్రిపాఠిని సీఎస్‌కే రూ. 3.25 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. మిడిలార్డర్‌లో కీలకమవుతాడని సీఎస్‌కే భావించగా.. అతను 5 మ్యాచ్‌ల్లో 11 సగటుతో 55 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. 6 మ్యాచ్‌ల్లో 118 పరుగులే చేశాడు. జిడ్డు బ్యాటింగ్‌తో అభిమానులను విసిగించాడు. ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయలేదు. విజయ్ శంకర్‌కు కూడా సీఎస్‌కే ఉద్వాసన పలకనుంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 9.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన రవిచంద్రన్ అశ్విన్ కూడా చేతులెత్తేసాడు. సుదీర్ఘం కాలం తర్వాత సీఎస్‌కేలోకి రీఎంట్రీ ఇచ్చిన అశ్విన్.. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తాడని అంతా భావించారు. కానీ అతను 9 మ్యాచ్‌ల్లో 9.13 ఎకానమీతో 7 వికెట్లు మాత్రమే తీసాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అశ్విన్‌ను కూడా సీఎస్‌కే వదిలేసే అవకాశాలు ఉన్నాయి. అనామక ప్లేయర్‌గా ఈ సీజన్ ఆడిన ధోనీ.. రుతురాజ్ గైక్వాడ్ దూరమవ్వడంతో జట్టును నడిపించాడు. 14 మ్యాచ్‌ల్లో 24.50 సగటుతో 196 పరుగులు చేశాడు. అయితే అతని జిడ్డు బ్యాటింగ్ కొన్ని మ్యాచ్‌ల్లో సీఎస్‌కే విజయవకాశాలు దెబ్బతీసింది.

# విశ్వేజ



## కిడ్నీలు పాడయ్యే ముందు కనిపించే లక్షణాలు ఇవే.. జాగ్రత్త!

మన శరీరంలో ముఖ్యమైన భాగాలుగా మూత్రపిండాలను చెప్పాలి. సరిగ్గా మూత్రపిండాలు పని చేస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. మూత్రపిండాలు మన శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపి రక్తంలో మలినాలు చేరకుండా మన శరీరాన్ని కాపాడతాయి. ఇక అటువంటి మూత్రపిండాల ఆరోగ్యం పైన ప్రతి ఒక్కరికి కచ్చితంగా శ్రద్ధ ఉండాలి. ఒక్కోసారి మూత్రపిండాల సమస్య వచ్చినప్పటికీ సమస్య తీవ్రతరం అయ్యేవరకు అర్థం కాదు. మూత్రపిండాలు పాడయ్యే ముందు కనిపించే లక్షణాలు మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు రావడానికి ముందు శరీరంలో కొన్ని లక్షణాలు తప్పకుండా కనిపిస్తాయి. ఒకవేళ ఆ లక్షణాలు కనిపిస్తే మూత్రపిండాల వైద్యుల్ని సంప్రదించి, మూత్రపిండాల ఆరోగ్యం గురించి తెలుసుకోవడం కచ్చితంగా చేయాలి. ఇక ఇంతకీ మూత్రపిండాలు పాడయ్యే ముందు కనిపించే లక్షణాలు ఏమిటి అనే వివరాల్లోకి వెళితే.. చర్మ ఆరోగ్యానికి మూత్రపిండాల ఆరోగ్యానికి లింక్ మూత్రపిండాలు పాడయ్యే ముందు మన శరీరంలో అనేక లక్షణాలు కనిపిస్తాయి. కిడ్నీ సమస్య మూత్ర విసర్జన మరియు కడుపు నొప్పికి సంబంధించిన లక్షణాలకు పరిమితం కాదు. మూత్రపిండాలు పాడయ్యే ముందు అనేక చర్మ సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంది. చర్మం పొడిబారడం, దురదగా అనిపించడం, పొరలు పొరలుగా మారడం మూత్రపిండాల సమస్యలకు సంబంధించిన లక్షణాలుగా చెప్పవచ్చు. కాబట్టి చర్మానికి సంబంధించి ఇటువంటి లక్షణాలు కనిపిస్తే తస్మాత్ జాగ్రత్త. కళ్ళ చుట్టూ వాపు.. నిర్లక్ష్యం చెయ్యొద్దు ఒక్కోసారి కిడ్నీ సమస్యలకు సంబంధించిన లక్షణాలు కళ్ల ద్వారా తెలుస్తాయి. కళ్ళ చుట్టూ వాపుకు కంటి పరీక్షలు చేయించుకున్నా ఎటువంటి కారణం తెలియకపోతే కచ్చితంగా కిడ్నీల ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలి. కంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నందున, కళ్ళ చుట్టూ వాపు వస్తే నిర్లక్ష్యం చేయకూడదు. ఇక కండరాల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తరచూ యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్లు, కళ్ళలో వాపు వంటి లక్షణాలు కిడ్నీ సమస్యలకు కారణం. ఈ లక్షణాలతో కిడ్నీలకు ముప్పు కిడ్నీలు రక్తాన్ని సరిగ్గా వడ పోయకపోతే రక్తహీనత కలుగుతుంది. ఫలితంగా అలసట నీరసం వంటి సమస్యలు వస్తాయి .ఇక కిడ్నీలు వ్యర్థాలను వడపోసి మూత్రం గా బయటకు పంపించకపోతే మూత్ర విసర్జన కూడా తక్కువ అవుతుంది. మూత్రంలో రంగు మార్పు, దుర్వాసన రావడం కూడా కిడ్నీలు సరిగా పనిచేయడం లేదేమో అని చెప్పడానికి సంకేతం. వీపుపై భాగంలో పక్కటెముకల కింద కుడి లేదా ఎడమ వైపున నొప్పి వస్తే అది కూడా కిడ్నీలు పాడయ్యాయి అని చెప్పే సంకేతం. కాబట్టి ఈ లక్షణాలు కనిపిస్తే అసలు నిర్లక్ష్యం చేయొద్దు.

# విపరీతంగా జుట్టు రాలుతుందా? అయితే ఈ రెమిడీస్ ట్రై చెయ్యండి!



జుట్టు మనిషి అందాన్ని మరింత ఇనుమడింప చేస్తుంది. అటువంటి జుట్టు రాలిపోతున్న సమస్య ఇప్పుడు చాలా ఎక్కువగా పెరిగిపోయింది. ఎవరు చూసినా జుట్టు రాలిపోతోందని తెగ బాధపడుతున్నారు. జుట్టు రాలకుండా ఉండాలంటే ఏం చేయాలి? ఏం చేస్తే మనం ఆరోగ్యకరమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు? ఈ ప్రశ్నలు ప్రతి ఒక్కరిని ఆలోచించేలా చేస్తున్నాయి.

జుట్టు రాలటానికి అనేక కారణాలు

అయితే జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఒత్తిడి జుట్టు రాలడానికి ముఖ్యమైన కారణం. అంతేకాదు ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న, జన్యుపరమైనటువంటి కారణాలు ఉన్న, హార్మోన్లలో అసమతుల్యత, థైరాయిడ్ సమస్యలు, విటమిన్ల లోపం, ఐరన్ లోపం వంటి సమస్యలు ఉన్న జుట్టు రాలిపోతుంది. కొన్ని రకాల మందులను వినియోగించే వారికి కూడా జుట్టు రాలే సమస్య ఎక్కువగా ఉంటుంది. జుట్టు రాలే సమస్య నివారణలు జుట్టు రాలిపోతున్న సమస్యను నివారించడం కోసం చాలామంది రకరకాల నూనెలను వాడుతూ ఉంటారు. అయితే నూనెలకు బదులుగా జుట్టు రాలే సమస్యను నివారించడానికి మంచి ఆహారం తీసుకోవడం అవసరం. ప్రోటీన్లు, ఐరన్, విటమిన్లు సమృద్ధిగా ఉండే సమతుల ఆహారాన్ని తీసుకోవడం వల్ల జుట్టు రాలే సమస్యను నివారించవచ్చు. కొబ్బరి నూనె, బాదం నూనె వంటి నూనెలతో తలకు మసాజ్ చేయడం వల్ల జుట్టు రాలే సమస్య నివారణ అవుతుంది. ఇది రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.


ఈ విషయాల్లో జుట్టు ఆరోగ్యం కోసం జాగ్రత్త యోగా, ధ్యానం వంటి పద్ధతుల ద్వారా కూడా జుట్టు రాలే సమస్యను నివారించవచ్చు. మనం ఉపయోగించే సబ్బులు, షాంపూల వల్ల కూడా జుట్టు రాలే సమస్య వస్తుంది కాబట్టి, వీటి విషయంలో కూడా జాగ్రత్తగా ఎంపిక చేసుకొని జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఇక జుట్టు స్ట్రెయిటనింగ, కర్లింగ్ వంటి చర్యలతో కూడా జుట్టుకు హాని కలుగుతుంది.

వీటితో జుట్టు రాలే సమస్య నుండి ఉపశమనం

ఇంట్లోనే సహజసిద్ధమైన ఉల్లి రసాన్ని, తలకు బాగా పట్టించి 15 నిమిషాల పాటు మసాజ్ చేసుకుంటే జుట్టు రాలడం తగ్గి, మళ్లీ జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. అదేవిధంగా బియ్యం కడిగిన నీళ్లను తలకు బాగా పట్టించి, 15 నిమిషాల తర్వాత జుట్టు కడుక్కుంటే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది.

### విపరీతమైన తలనొప్పి, ఒళ్ళునొప్పులు, కంటి సమస్యలతో బాధపడుతున్నారా?

# ఫైబ్రోమయాల్జియా కావచ్చు.. జాగ్రత్త!



ఉన్నట్టుండి విపరీతమైన తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, కంటి చూపు మందగించడం, వంటి సమస్యలతో చాలామంది బాధపడుతూ ఉంటారు. అయితే మూడు నెలల కంటే ఎక్కువగా ఇలా తలనొప్పి ఒళ్లు నొప్పులు కంటిచూపు మందగించడం వంటి సమస్యలతో బాధపడితే వారు ఖచ్చితంగా అలర్ట్ అవ్వాల్సిందే. ఎందుకంటే అది ఫైబ్రోమాయాల్జియా కావచ్చు అని వైద్యులు చెబుతున్నారు.

తీవ్రంగా వేధించే ఫైబ్రోమయాల్జియా

ఈ ఫైబ్రోమయాల్జియా సమస్య చాలా తీవ్రంగా బాధిస్తుంది. ఈ సమస్యలో మొత్తం శరీరం శరీరంలోని కండరాలు నరాల వ్యవస్థ అంతటా నొప్పి వ్యాపిస్తుంది. ఇవి మాత్రమే కాదు ఎముకలు కూడా ప్రభావితమవుతాయి ఎముకలు ,మృదులాస్థి, టెండాన్లు ఇలా శరీరమంతటా ఉన్న ఎముకలు, నరాలు, కండరాలలో తీవ్రమైన నొప్పి బాధిస్తుంది. ఫైబ్రోమయాల్జియా రావటానికి అనేక కారణాలు

అసలు ఈ ఫైబ్రో మయాల్జియా సమస్య ఎందుకు వస్తుంది అంటే దీనికి రకరకాల కారణాలు ఉన్నాయి. ఈ సమస్య జన్యు సంబంధంగా రావచ్చు. వివిధ రకాల ఇన్ఫెక్షన్ల కారణంగా రావచ్చు. శారీరకంగా గాయాలకు గురైన తర్వాత వచ్చే అవకాశం లేకపోలేదు. దీర్ఘకాలంగా మానసిక ఒత్తిడికి లోనైన వారికి వచ్చే అవకాశం ఉంది. అయితే పురుషుల కంటే మహిళలకే ఎక్కువగా ఈ సమస్య వచ్చే ప్రమాదం ఉంది. ఫైబ్రోమయాల్జియాకు శాశ్వత పరిష్కారం లేదు ఈ సమస్య వచ్చినప్పుడు విపరీతమైన తలనొప్పి, టెన్షన్, యాంగ్జైటీ, డిప్రెషన్ వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇక ఆస్టియో ఆర్థరైటి,స్ రుమటాయిడ్ ఆర్థరైటిస్, లూపస్ ఉన్నవారిలో కూడా ఫైబ్రోమయాల్జియా వచ్చే అవకాశం ఉంది. ఫైబ్రోమయాల్జియాకు శాశ్వత పరిష్కారం లేదు. ఇది మళ్లీ రాకుండా తిరిగి నియంత్రించే అవకాశం లేదు. కేవలం లక్షణాలను నియంత్రించటానికి మందులు ఉన్నాయి. కాళ్ళ నరాల నొప్పులు.. ఈ వ్యాధుల డేంజర్ బెల్స్.. మూడు నెలలు నొప్పులుంటే నిర్లక్ష్యం చెయ్యొద్దు.. దీని నుండి ఉపశమనం పొందడానికి మెడిటేషన్ కూడా ఎంతగానో సహాయపడుతుంది. మూడు నెలలకు పైగా శారీ రక నొప్పులు, విపరీతమైన తలనొప్పి వేధిస్తుంటే, కంటి చూపులో మార్పు చోటు చేసుకుంటే ఫైబ్రోమయాల్జియాగా అనుమానించి వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడం అవసరం. లేదంటే అది తీవ్రతరమైతే మీ రోజువారీ జీవితం కూడా ప్రభావితం అవుతుంది.

# మార్కెట్

## నూతన గనులను సాధించుకోవాలి

### కోలిండియా, సింగరేణిపై కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్ : వచ్చే రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వరంగ బొగ్గు సంస్థలు డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తం కావాలని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు అందుబాటులోకి తీసుకురావచ్చుని, తద్వారా విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గి ప్రజలకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశానికి కోలిండియా, సింగరేణి ఉన్నతాధికారులు హాజరయ్యారు. సింగరేణి సీఎండీ ఎన్ బలరాం హైదరాబాద్ సింగరేణిభవన్ నుంచి సమీక్షలో పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కంపెనీ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్ల, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పలు సూచనలు చేశారు. కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలని సూచించారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతిని మెరుగుపరచాలని కోరారు.

### రహస్య పత్రాలను లీక్‌చేస్తే కఠిన చర్యలు



సింగరేణి సంస్థకు సంబంధించిన రహస్య సమాచారాన్ని బయటకు లీక్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంస్థ డైరెక్టర్ (పీపీ అండ్ పర్సనల్) హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఒక సర్క్యులర్ జారీచేశారు. కంపెనీ రహస్య పత్రాలు తమకు ఇవ్వాల్సిందిగా కొందరు వ్యక్తులు ఉద్యోగులను, అధికారులను బెదిరిస్తున్నట్లు, ఒత్తిడికి గురిచేస్తున్నట్టు తెలుస్తున్నదని, అలాంటి వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్నా లెక చేయాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు.

## పసిడి కొనుగోళ్లకు ధరల షాక్

### 2025-26లో 10 శాతం వరకు తగ్గనున్న డిమాండ్



ఇక్రా నివేదికలో వెల్లడి

ముంబై : రికార్డు స్థాయిలో దూసుకుపోయిన ధరల కారణంగా బంగారు ఆభరణాల వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆభరణాల వినిమయం 9 శాతం నుంచి 10 శాతం వరకు తగ్గే అవకాశాలున్నాయని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బంగారం ధరలు 33 శాతం పెరగడం ఇందుకు కారణమని తెలిపింది. 2024-25లో కడ్డీల వినిమయం 17 శాతం, నాణేలు 25 శాతం చొప్పున పెరిగాయని పేర్కొంది. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్లాయని ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్రూపు హెడ్ జితిన్ మక్కర్ తెలిపారు. ఈ ఏడాది కడ్డీలు, నాణేల డిమాండ్ 10 శాతం మించే అవకాశాలు లేదని ఆయన స్పష్టంచేశారు. రిటైల్ విస్తరణ, అసంఘటిత విభాగం అధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్నదంటున్న ఆయన.. పెరుగుతున్న ధరల కారణంగా వినియోగం తగ్గుతున్నప్పటికీ, పండుగ సీజన్‌లో డిమాండ్ తగ్గే అవకాశాలు లేవని స్పష్టంచేశారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బంగారు ఆభరణాల వినిమయం విలువలో గణనీయమైన 28 శాతం పెరుగుదల కనిపించింది. ఈ ఏడాది కూడా ఇదే తరహా పెరుగుదల ఉంటుందని పేర్కొంది. ధరలు పెరిగే అవకాశాలు తక్కువే.. ప్రస్తుతం కొనసాగుతున్న బంగారం ధరలు ఈ ఏడాది ఇదే స్థాయిలో కొనసాగే అవకాశాలున్నాయని ఇక్రా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అంతర్జాతీయంగా ఏదైనా అనిశ్చిత పరిస్థితులు నెలకొంటే తప్ప ధరల్లో పెద్దగా మార్పులు ఉండవని తెలిపింది.

రూ.500 తగ్గిన తులం ధర

గత కొన్ని రోజులుగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో దేశీయ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర రూ.500 దిగొచ్చింది. దీంతో పదిగ్రాముల విలువ రూ.99 వేల దిగువకు రూ.98,500కి పడిపోయింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర అంతే స్థాయిలో తగ్గి రూ.98 వేలుగా నమోదైంది. కానీ, వెండి ధరలు యథాతథంగా ఉన్నాయి. కిలో వెండి రూ.1,00,000గా ఉన్నది.

## నయా జుపిటర్ ధర రూ.88,942

న్యూఢిల్లీ, మే 29: ప్రముఖ వాహన సంస్థ టీవీఎస్ మోటర్ కంపెనీ..దేశీయ మార్కెట్లోకి అప్‌గ్రేడెడ్ చేసిన నయా స్కూటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. జూపిటర్ 125 డ్యూయల్ టోన్ స్మార్ట్‌కనెక్ట్‌ని పరిచయం చేసింది. ఈ స్కూటర్ ధర రూ.88, 942గా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి.

జావా యెజ్డీ షోరూం

జావా యెజ్డీ.. తాజాగా హైదరాబాద్‌లో మరో షోరూంను తెరిచింది. కంపెనీకి చెందిన వాహనాలకు డిమాండ్ అధికంగా ఉండటం వల్లనే మరో షోరూంను ప్రారంభించినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.



# కూటమి అరాచక పాలనకు ఏడాది

## జూన్ 4న వెన్నుపోటు దినంగా నిరసన

## జగన్ పిలుపు మేరకుకార్యక్రమాలు: సజ్జల



అమరావతి : రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ అరాచక, మోసపూరిత పాలనకు జూన్ 4కు ఏడాది అవుతుందని వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి అన్నారు.. ఆ రోజు వైసిపి నిరసన దినంగా పిలుపునిచ్చిందని అన్నారు. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన చంద్రబాబు పాలనకు నిరసనగా జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమానికి జగన్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రతీ జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు..ఏడాదిలో ఒక్కటంటే ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ప్రశ్నించే గొంతులు లేవకుండా భయోత్పాతాన్ని సృష్టించిన ప్రభుత్వం దేశ చరిత్రలోనే ఉండదన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఏడాది లోనే 95 శాతం హామీలు అమలు చేశారని కొనియాడారు. ఏడాదిలో ఎంత విధ్వంసం చేయాలో చంద్రబాబు చూపించారని ఎద్దేవా చేశారు.. అధికారం చేతిలో ఉంటే ఎన్ని దాడులు చేయొచ్చనేది చేసి చూపించారన్నారు. సంపద సృష్టిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చారని.. ఇప్పుడు పీ4 అంటున్నారని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి తెలిపారు. ఎవర్నో తీసుకువస్తాను.. మీరు మీరు చూసుకోండి అంటున్నారని.. ఈ మధ్య మరీ బరితెగించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.. ఎవరూ ప్రశ్నించకుండా హింసాకాండ క్రియేట్ చేస్తున్నార న్నారు.. గతంలో మామకు వెన్నుపోటు- పొడిచారు.. ఇప్పుడు రాష్ట్ర ప్రజలందరికీ పొడుస్తున్నారని విమర్శించారు.. వెన్నుపోటుకు పేటెంట్ అంటే చంద్రబాబే గుర్తుకు వస్తారన్నారు.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు- పొడిచిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటుదినం పోస్టర్‌ను నేతలతో కలసి సజ్జల ఆవిష్కరించారు. చంద్రబాబు సీఎంగా తొలి ఏడాదిలోనే రూ.1.49 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆ సొమ్ము దేనికి వినియోగించారో తెలియదు. ఆనాడు మామకు వెన్నుపోటు- పొడిస్తే, ఈ రోజు నేరుగా తనను నమ్మి ఓటు- వేసిన ప్రజలకే వెన్నుపోటు- పొడిచారు. దీనిని ప్రశ్నిస్తూ వైయస్‌ఆర్‌సీపీ వెన్నుపోటు-దినంను నిర్వహిస్తోంది. నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు ర్యాలీలుగా వెళ్ళి స్థానికంగా ఉన్న అధికారులకు మెమోరాండంలు సమర్పిస్తాయి. ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని దానిని తక్షణం విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు- మోసపోయిన ప్రజలు కూడా పాల్గొని, ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

# మరింత పకడ్బందీగా తిరుమలలో భద్రత

## ఇవో తదితరులతో సమీక్షించిన డిజిపి

## శ్రీవారిని దర్శించుకున్న హరీష్ కుమార్ గుప్తా

తిరుమల : దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా తిరుమలలో భద్రతను బలోపేతం చేయాలని నిర్ణయిచారు. ఎలాంటి అనూహ్య ఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండేలా చర్యలపై చర్చించారు. తిరుమల భద్రతపై ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, తితిదే ఈవో జె.శ్యామలరావు సమక్షంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో తిరుపతి ఎస్పీ, తితిదే ఇన్‌ఛార్జ్ సీవీఎస్‌వో హర్షవర్ధన్ రాజు భద్రతా అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో తిరుమలకు ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని మెరుగైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు- చేయడం అవసరమని తెలిపారు. ఏపీఎస్పీ, డీఏఆర్, ఎస్పీఎఫ్, హోంగార్డు, సివిల్ పోలీసులు, తితిదే సెక్యూరిటీతోపాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీమ్ ఏర్పాటుపై దృష్టి పెట్టాలని సూచించారు. వివిధ సెక్యూరిటీ ఏజెన్సీలకు స్థిరమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించాలన్నారు. అలిపిరి వద్ద బహుళ స్థాయి వాహన తనిఖీ వ్యవస్థ, డిఫెన్స్ ఏజెన్సీలతో కలిసి సెన్సార్ ప్లే సిస్టమ్, ఆధునిక భద్రతా పరికరాలు, సైబర్ భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. తితిదే ఈవో జె. శ్యామలరావు మాట్లాడుతూ.. భద్రతపై అనుబంధ ఏజెన్సీలతో ఒక సమన్వయ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడ్డారు. తిరుమలలో సైబర్ భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. విస్తృతస్థాయిలో తిరుమల భద్రతపై సమీక్ష నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీజీసుధాకర్‌రెడ్డి, అడిషనల్ డీజీ మహేశ్ చంద్ర లద్దా, అనంతపురం రేంజ్ డీఐజీ డా.శేముషి, ఐఎస్‌డబ్ల్యూ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, తితిదే అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అంతకుముందు డిజిపి తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయం వద్ద అర్చకులు, అధికారులు డీజీపీకి స్వాగతం పలికారు. స్వామి దర్శనం అనంతరం అదనపు ఈవో వెంకయ్య చౌదరి శ్రీవారి ప్రసాదాలు, తీర్థ ప్రసాదాలు ,స్వామి ప్రతిమను అందజేశారు. ఆలయ వేదపండితులు రంగనాయకుల మండపంలో ఆయనకు వేదాశ్వీరచనం చేశారు. ఆయన వెంట సీవీఎస్వో వి. హర్షవర్ధన్ రాజు, ఆలయ డిప్యూటీ- ఈవో లోకనాథం తదితరులు హాజరయ్యారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని అధికారులు వెల్లడించారు. గురువారం స్వామివారిని 69,019 మంది భక్తులు దర్శించుకోగా 37,774 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.42 కోట్లు- ఆదాయం వచ్చిందని వివరించారు.

# బిజెపిలో ఎవరికి వారే యమునా తీరే

## పరస్పర విరుద్ధంగా వ్యాఖ్యలు..ఆరోపణలు

## కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినా కానరాని మార్పు

హైదరాబాద్ : బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత నిన్న మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బీఆర్‌ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైల్లో ఉన్న సమయంలోనే ఈ ప్రతిపాదన వచ్చిందని తెలిపారు. తాను పార్టీలో ఉన్నంత కాలం అది కుదరదన్న ఉద్దేశంతోనే తనను కేసీఆర్‌కు దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తనను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆరే తన నాయకుడుని, ఇతరుల నాయకత్వంలో తాను పనిచేయనంటూ కవిత చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. అయితే బీజేపీ హైకమాండ్ నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ తెలంగాణ బీజేపీ నేతల తీరు మారడం లేదు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి వ్యాఖ్యలను పార్టీ నేతలే పట్టించుకోని పరిస్థితి. పార్టీకి నష్టం కలిగించేలా నేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. గతంలో ఎన్వీఎస్ ప్రభాకర్ కూడా జూన్ 2న బీఆర్‌ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కాబోతోందంటూ సంచలన కామెంట్స్ చేశారు. అంతేకాకుండా దుబ్బాక ఎంపీ రఘునందన్ కూడా జూన్ 2న ఎమ్మెల్సీ కవిత కొత్తపార్టీ పెట్టబోతుందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో తెలంగాణ బీజేపీ నేతల కామెంట్స్ సొంత పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయి. నేతల మధ్య ఏదైనా అభిప్రాయాలు ఉంటే మీడియాకు చెప్పే ముందు రాష్ట్ర నాయకత్వంతో పాటు- జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, ఇవి చేయడకుండా ఎవరి తోచిన విధంగా వారు మీడియా ముందుకు వెళ్లి మాట్లాడితే పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఉందంటూ పార్టీ నేతలకు రెండు రోజుల క్రితం కిషన్ రెడ్డి చెప్పారు. అయితే కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పార్టీ నేతలు పట్టించుకోవడం లేదా లేక పార్టీలో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయా అనే దానిపై పెద్ద ఎత్తున బీజేపీలో చర్చ జరుగుతోంది.

# కడప మహానాడు అద్భుత విజయం

## జిల్లా నాయకత్వమంతా శ్రమించి పనిచేశారు

## కార్యకర్తల సమిష్టికృషి అభినందనీయం

## టెలి కాన్ఫరెన్స్‌లో నేతలను ప్రశంసించిన చంద్రబాబు



అమరావతి : కడప మహానాడు అద్భుతంగా జరిగిందని.. జిల్లా నాయకత్వమంతా కలిసి పనిచేసి విజయవంతం చేశారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సక్సెస్ చేసిన నేతలకు అభినందనలు... కార్యకర్తలకు హ్యాట్సాఫ్ అని అభినందించారు. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో నిరూపితమైందన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి నాయకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మంత్రులంతా కార్యకర్తల్లా పనిచేసి స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. మహానాడులో ప్రవేశపెట్టిన 'నా తెలుగు కుంటుంబం'లోని ఆరు శాసనాల కాన్సెప్ట్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నామన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందని తెలిపారు. ప్రజలకు ఏడాది పాలనలో ఏం చేశామో... రాబోయే రోజుల్లో ఏం చేస్తామో మహానాడు ద్వారా వివరించామన్నారు. ప్రజలతో నాయకులు మరింత మమేక మవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలని సూచనలు చేశారు. తాను ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణం కూడా అదే అని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని... ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా సంక్షేమ కేలండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. మరోవైపు కోనసీమ జిల్లాలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా ముమ్మరంగా ఏర్పాట్లు జరుగు తున్నాయి. శనివారం మధ్యాహ్నం గంటలకు ముమ్మిడివరం మండలం సి. హెచ్.గున్నేపల్లి గ్రామంలో ఏర్పాటు- చేసిన హెలిపాడ్‌లో సీఎం దిగనున్నారు. అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1:05 గంటలకు కాట్రేనికోన మండలం చెయ్యారులో ఉపాధి హామీ పథకంలో పూడికతీత తీసే ఉపాధి కూలీలతో మాటామంతి నిర్వహిస్తారు. అనంతరం అక్కడే ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో పలువురు అర్హులకు పింఛన్ పంపిణీ చేయనున్నారు. అదే గ్రామంలో ఏర్పాటు- చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్తులతో సమావేశం కానున్నారు. అక్కడే జిల్లాకు సంబంధించి పేదల సేవలో బంగారు కుటుంబ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం సీహెచ్ గున్నేపల్లి గ్రామంలో 3:35 గంలకు నియోజకవర్గం లోని టీ-డీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో పాల్గొననున్నారు. 5:15 గంటలకు గున్నేపల్లి హెలిప్యాడ్ నుంచి తిరిగి ప్రయాణం కానున్నారు. జిల్లాలో సుమారు ఐదు గంటల పాటు- సీఎం పర్యటన జరగనుంది. ఈ నేపథ్యంలో ఏర్పాట్లు-ను జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ కృష్ణారావు, చంద్రబాబు నాయుడు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజులు పరిశీలించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సహకరించాలని వారు కోరారు.

# క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

## పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ




పాట్నా : ప్రధాని మోడీని యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ కలిశారు. పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో కలిసి వైభవ్ సూర్యవంశీ.. మోడీని కలిశారు. చిన్న వయసులో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్‌లో ఆడిన వైభవ్ సూర్యవంశీ రికార్డులు సృష్టించాడు. దేశ వ్యాప్తంగా సీనియర్ క్రికెటర్ల నుంచి, ప్రముఖుల నుంచి ప్రశంసలు అందాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోడీ ఎక్స్ ట్విట్టర్‌లో ఫొటోలు పోస్ట్ చేశారు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 2025 ఐపీఎల్‌లో మెరుపులు సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి సరికొత్త చరిత్ర సృష్టించాడు. గతేడాది జెడ్డాలో జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. అప్పుడు వైభవ్ వయసు కేవలం 13 సంవత్సరాలు. ఏప్రిల్ 19న జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్‌లోకి ఎంట్రీ- ఇచ్చాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతికే సిక్స్ కొట్టి సూపర్ అనిపించుకున్నాడు. ఇక అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడలేదు. వరుసగా జరిగిన ఏడు మ్యాచ్‌ల్లో మెరుపులు సృష్టించాడు. 36 సగటు-తో 252 పరుగులు, 206.55 స్ట్రయిక్ రేట్‌తో యశస్వి జైస్వాల్‌తో బలమైన ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈక్రమంలో ప్రధాని మోడీ సూర్యవంశీని అభినందించారు. మంచి భవిష్యత్ ఉందని, ఇలాగే ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత

## వృద్ధులు, వికలాంగులకు ఇంటివద్దకే సరుకులు

## జూన్ 1నుంచి ఆదివారాల్లోనూ పంపిణీ ఏర్పాట్లు

## అధికారులతో సమీక్షించిన మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ : ప్రజా పంపిణీ వ్యవస్థలో డీలర్లే ముఖ్యమని, వారు బాధ్యతతో సరుకులు పంపిణీ చేయాలని,ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలని కోరారు. విజయవాడలో కలెక్టర్లు, పౌరసరఫరాలశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాల పంపిణీకి సిద్ధం కావాలని ఆదేశించారు. గతంలో కార్డుదారుల కుటు-ంబాలకు కుటు-ంబ పెద్దలా ఉన్న రేషన్ డీలర్లు అదే విధంగా ఇప్పుడు కూడా మనసుపెట్టి పనిచేసి లబ్ధిదారులకు గౌరవంగా సేవలందించాలన్నారు. రేషన్ దుకాణాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన తూకంతో సరకులు పంపిణీ చేయటం, ధరలు, స్టాక్ బోర్డ్, పోస్టర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో సైతం సరకుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఒకటో తేదీ నుంచి 5వ తేదీలోపే దివ్యాంగులు, వృద్ధులకు రేషన్ సరకులు పంపిణీ చేసేందుకు చొరవ చూపాలని మంత్రి సూచించారు. వాట్సప్ గ్రూపు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం వల్ల కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ ఎప్పుడైనా సాంకేతిక సమస్యలు ఎదురైనాసరే కార్డుదారులకు ఇబ్బందిలేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ-పోస్, వేయింగ్ మిషన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేశామన్నారు.

# పాక్ ఎజెండాను మోస్తున్న కాంగ్రెస్

## సిఎం రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం

## మండిపడ్డ బిజెఎల్‌పినేత మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ : రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేందుకు కాంగ్రెస్ విదేశీ అజెండాను మోస్తుందని విమర్శించారు. సీఎం శిఖండి రాజకీయాలు చేస్తున్నారని.. ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదని తెలిపారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేంత వరకు కొనసాగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానంతో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని.. దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానమని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీకి దేశప్రజలంతా అండగా నిలబడి తిరంగా ర్యాలీలు చేస్తున్నారని.. కాంగ్రెస్ నేతలు జైహింద్ ర్యాలీల పేరుతో పాకిస్థాన్ పాట పాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దివాళాకోరు రాజకీయాలు చేస్తుందని.. దేశభద్రత, విదేశాంగ వ్యవహారాలను కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గుచేటని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి తెలిపారు. పాకిస్థాన్ కాల్పుల విరమణ అంటూ కాళ్ల బేరానికి వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవాలు తెలియకుండా కాంగ్రెస్ నేతలు తప్పుడు కూతలు కూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల తీరు చూస్తుంటే.. భారత జాతీయ కాంగ్రెస్‌ను.. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణచివేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ చేసిన చారిత్రక తప్పిదాలను ప్రధాని మోడీ సరిదిద్దుతున్నారన్నారు. కశ్మీరు విషయంలో అమెరికా జోక్యం చేసుకుందని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని... యుద్ధాన్ని ఆపమని పాకిస్థాన్ ప్రాథేయపడిందన్నారు. ఉగ్రవాదాన్నీ అంతమొందించేంత వరకు ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# కిటికీలోంచి నోట్ల కట్టలు విసిరిన అవినీతి అధికారి

భువనేశ్వర్ : అక్రమంగా ఆర్జించిన ఓ ఒడిషా ఇంజనీరు తన ఇంటికి విజిలెన్స్ అధికారులు దాడికి రావడంతో హడావుడిగా దాదాపు 2 కోట్ల రూపాయల నోట్ల కట్టలను కిటికీలో నుంచి రోడ్డుపైకి విసిరేశాడు. ఆ రెండు కోట్ల రూపాయల నోట్లతో పాటు-, మొత్తం 2 . 1 కోట్ల నగదును ఒడిశా విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. భువనేశ్వర్ లో చీఫ్ ఇంజనీర్ బైకుంఠ నాథ్ సారంగి మొత్తానికి విజిలెన్స్ అధికారులకు చిక్కాడు. బైకుంఠ నాథ్ లెక్కలలో చూపని ఆస్తులు ఎన్నో కూడగట్టాడని సమాచారం అందడంతో ఒడిశా విజిలెన్స్ బృందం ఆ యన నివసిస్తున్న ఫ్లాట్ కు చేరుకున్నారు. విజిలెన్స్ అధికారులను చూడగానే ఇంజనీర్ కిటికీలోంచి రూ. 500 నోట్ల కట్టలను విసిరేశాడు. సాక్షుల సమక్షంలో విజిలెన్స్ బృందం ఆ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు- తెలిపారు. అధికారులు భువనేశ్వర్, అంగుల్, పిపిలి లోని ఏడు ప్రదేశాలలో ఒకసారి ఆకస్మిక దాడులు జరిపారు. భువనేశ్వర్ లోని దుండుమా లోని ఒక ఫ్లాట్ నుంచి కోటి రూపాయలు, అంగుల్ జిల్లా కరడగాడియా లోని అతడి రెండు అంతస్తుల ఇంట్లో రూ. కోటీ- పదిలక్షలు స్వాధీనం చేసుకున్నారు. అంగుల్ లోని విజిలెన్స్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి జారీ చేసిన సెర్చ్ వారెంట్ల కింద ఈ సోదాలు జరిగాయి. విస్తృత్త ఆపరేషన్ కు 8 మంది డిఎస్ పీలు, 12 మంది ఇన్ స్పెక్టర్లు, ఆరుగురు అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్లు, పలువురు సిబ్బంది నాయకత్వం వహించారు.




## తప్పుచేస్తే..క్షమాపణ కోరేవాడిని: కమలహాసన్

స్టార్ యాక్టర్ కమల్ హాసన్ ఇటీవల తన కొత్త సినిమా థగ్ లైఫ్ ప్రమోషన్ కార్యక్రమంలో కన్నడ భాష గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. కన్నడ భాష తమిళం నుంచి పుట్టిందని ఆయన వ్యాఖ్యానించడంపై కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశం కర్ణాటకలో రాజకీయ రంగు పులుముకుంది. కమల్ హాసన్ సినిమాను రాష్ట్రంలో బ్యాన్ చేస్తామని రాజకీయ పార్టీలు హెచ్చరించాయి. అయితే, తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పడానికి కమల్ హాసన్ నిరాకరించారు. తన వ్యాఖ్యలు తప్పు అని భావిస్తేనే క్షమాపణలు చెప్పేవాడిని సమర్థించుకున్నారు. 'నాకు గతంలో బెదిరింపులు వచ్చాయి. కానీ ప్రేమ ఎప్పుడూ గెలుస్తుంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ పట్ల నాకు ఉన్న ప్రేమ నిజం. ఒక ఎజెండా ఉన్నవారు మాత్రమే వేరే విధంగా అనుమానిస్తారని ఆయన అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, తాను చట్టాన్ని, న్యాయాన్ని నమ్ముతానని చెప్పారు. మరికొన్ని రోజుల్లో డీఎంకే మద్దతుతో రాజ్యసభలో అడుగుపెట్టనున్న కమల్ హాసన్ ఈ వ్యాఖ్యలతో దుమారాన్ని రేపారు. భాషను అమితంగా ప్రేమించే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోఇది పెద్ద వివాదంగా మారింది. కన్నడ రక్షణ వేదిక అతడిపై కేసు నమోదు చేసింది. కర్ణాటకలో సినిమా బిజినెస్ కావాలి, అయినా కూడా కన్నడను అవమానిస్తారా..? అని కన్నడ ప్రజలు మండిపడుతున్నారు. కన్నడ కన్నా తమిళం గొప్పదనే ప్రయత్నం చేస్తున్నాడని కమల్ హాసన్‌పై విరుచుకుపడుతున్నారు.







## మీ హృదయాన్ని కదిలించేందుకు వస్తున్నాం

కన్నప్పపై ప్రమోషన్స్ పెంచిన మంచు విష్ణు మంచు విష్ణు ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయికగా పరిచయం కానున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో విష్ణు (ఃశ-రష ÷ఎరష) ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఎక్స్ వేదికగా కౌంట్‌డౌన్ పోస్ట్ పెట్టారు. 28రోజులు మాత్రమే మిగిలిఉంది. భక్తి, యాక్షన్, మీ హృదయాన్ని కదిలించే కథతో జూన్ 27న రానున్నాం' అని పోస్ట్ పెట్టారు. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో విష్ణు ప్రచారాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే అమెరికాలో ప్రమోషన్ చేసిన ఆయన ఇప్పుడు ఇండియాలో వరుసగా ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో న్యూజెర్సీ, డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేశారు. ఈ సినిమాలో కీలక సన్నివేశాలకు సంబంధించిన హార్డ్‌డ్రైవ్‌ను అనుమతి లేకుండా బయటకు తీసుకెళ్లడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో విష్ణు పోస్ట్‌కు నెటిజన్‌లు దీనిపై కామెంట్స్ పెడుతున్నారు. 'హార్డ్‌డ్రైవ్ దొరికిందా అన్నా ' అని అడుగుతున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.

## బాలకృష్ణకు ఎన్టీఆర్ అవార్డు...

### అదృష్టగా భావిస్తున్నానన్న బాలయ్య

తెలంగాణ ప్రభుత్వం పదకొండేళ్ల తర్వాత సినిమా అవార్డులను గద్దర్ పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా 2014 నుంచి 2023 వరకు ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. ఇందులోనే స్పెషల్ అవార్డులుగా ఆరు అవార్డులను ప్రకటించారు. అందులో ఎన్టీఆర్ జాతీయ అవార్డును నందమూరి బాలకృష్ణకు ప్రకటించారు. ఈ అవార్డుపై బాలకృష్ణ స్పందించారు. ఎన్టీఆర్ అవార్డు రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. 'ఓవైపు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇంకో వైపు ఎన్టీఆర్ నట ప్రస్థానానికి 75 ఏళ్లు పూర్తయిన అమృత ఘడియాలు ఉన్నాయి. ఇలాంటి అద్భుతమైన సమయంలో 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు' నాకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆ దేవుడి వరంగా, నాన్నగారి ఆశీస్సులుగా అనుకుంటు-న్నాను. ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. సీఎం రేవంత్ రెడ్డి గారికి, జ్యూరీకి ధన్యవాదాలు. ప్రపంచ నలమూలలా ఉన్న తెలుగు ప్రజలు నన్ను దీవించడం వల్లే నాకు ఈ అవార్డు వచ్చిందని అనుకుంటు-న్నాను. మీ ప్రేమ, అనురాగం నా మీద ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటు-న్నాను' అని బాలకృష్ణ ఎమోషనల్ గా స్పందించారు.






## ముగ్గురు హీరోల భైరవం


### తెలుగు నేటివిటీకి తగ్గట్లుగా మార్పు

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఇలా ముగ్గురు హీరోల కలిసి ఓ సినిమా చేస్తున్నారంటే ఖచ్చితంగా సినిమాపై ఆసక్తి ఏర్పడుతుంది. పైగా ఈ ముగ్గురూ సినిమాలకి కొంత విరామం ఇచ్చారు. అలాంటి ముగ్గురు హీరోలు కలిసికట్టుగా 'భైరవం'తో ప్రేక్షకులు ముందుకు రావడం విశేషం. పైగా ఇది తమిళ 'గరుడన్' రిమేక్. తమిళ్ లో ఈ కథ మంచి విజయాన్నే అందుకుంది. కథ: గజపతివర్మ (మంచు మనోజ్), వరద (నారా రోహిత్) ఇద్దరూ మంచి మిత్రులు. వీరిద్దరి నమ్మిన బంటు- శ్రీను (బెల్లంకొండ సాయి శ్రీనివాస్). ఆ ఊర్లో వారాహీ అమ్మవారి గుడికి చెందిన భూముల మీద దేవాదాయ శాఖ మంత్రి (శరత్ లోహిత) కన్ను పడుతుంది. ఈ కుట్ర ప్రాణ స్నేహితులైన గజపతి, వరద, శ్రీను మధ్య ఎలాంటి విభేదాలని తీసుకొస్తుంది? ఎలాంటి పంతానికి కారణం అవుతుంది? గజపతి భార్య నీలిమ (ఆనంది), వరద భార్య పూర్ణిమ (దివ్యా పిళ్ళై), శ్రీను ప్రేమించిన అమ్మాయి వెన్నెల (అదితి శంకర్) ఈ కథలో ఎలాంటి పాత్రలు పోషించారు? అనేది మిగిలిన స్టోరీ.ఒరిజినల్ గా వెట్రిమారన్ తయారుచేస్తున్న కథ ఇది. ఆయన కథల్లో డెప్త్ వుంటుంది. కథ పరంగా చూసుకుంటే గరుడన్ బలమైనదే. గరుడన్ సినిమా చూసిన జనాలు కూడా కథ బావుంది కానీ స్క్రీన్ ప్లే లో కొత్తదనం లేదనే విమర్శ చేశారు. దర్శకుడు విజయ్ కనకమేడల ఈ కథని తెలుగులో ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా మలచడానికి తనవంతు ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో ఓ మాస్ కమర్షియల్ సినిమాని తీర్చిదిద్దడంలో కొంతమేరకు సక్సెస్ అయ్యాడు. చైల్డ్ వుడ్ ఎపిసోడ్ తో కథ మొదలౌతుంది. అయితే అది కాస్త నీరసంగానే సాగుతుంది. ముగ్గురు హీరోల పాత్రలు ఎస్టాబ్లెస్ చేసిన తర్వాత కథలో జోష్ వస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్ కి ముందు ఓ ముప్ఫై నిముషాలు ఆడియన్స్ కథలో ఎంగేజ్ చేసే విధంగా యాక్షన్ ని డిజైన్ చేశాడు దర్శకుడు. మిత్రులు శత్రువులుగా మారడం, ఇంట్రవెల్ బ్యాంగ్ తీర్చిదిద్దిన తీరు, గుడి నేపథ్యంలో సాగిన యాక్షన్ సీక్వెన్స్, శ్రీను క్యారెక్టర్ పూనకం... ఇవన్నీ ఆకట్టు-కునేలా తీర్చిదిద్దారు. అయితే సెకండ్ హాఫ్ డ్రామాని పండించడంలో తడబడింది. కథలోని ఆత్మని పట్టు-కోకుండా యాక్షన్ మోడ్‌లోకి నడిపేశారు. కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఫోర్స్ ఫుల్ గా అనిపిస్తాయి. గరుడన్ సమస్య కొత్తదనం లేని స్క్రీన్ ప్లే. తెలుగులోనూ అదే మైనస్ గా కనిపించింది. ఒక దశలో కథ ఊహకు అందిపోతుంది. అయితే మాస్ కమర్షియల్ సినిమాలని ఇష్టపడే ఆడియన్స్ కావాల్సిన కంటెంట్ అయితే ఇందులో వుంది. సినిమా డీసెంట్ గా వుంది. శ్రీచరణ్ బీజీఎం బావుంది. యాక్షన్ సీన్స్ ని ఎలివేట్ చేసింది. పాటలు రిజిస్టర్ కాలేదు. హరి కెమరా వర్క్ సినిమాకి మంచి ఫీల్ ని తీసుకొచ్చింది. గుడి సెట్ రియల్ గా వుంది. ఎడిటర్ ఇంకాస్త పదునుగా వుండాల్సింది. సినిమా బిగినింగ్, సెకండ్ హాఫ్ లో కొన్ని సీన్స్ ఇంకాస్త షార్ఫ్ గా చెప్పాల్సింది. కొన్ని డైలాగులు పేలాయి. దర్శకుడు విజయ్ మాస్ కి నచ్చే ఎంట్టంల్గ÷నర్ ని ఇవ్వగలిగాడు.

## ఒకే సినిమాకు రెండు రాష్ట్రాలు అవార్డులు సరికాదు

### జ్యూరీ చైర్మన్ మురళీమోహన్

తెలంగాణ ప్రభుత్వం దాదాపు పదకొండేళ్ల తర్వాత నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎఫ్ డీసీ చైర్మన్ దిల్ రాజు, జ్యూరీ చైర్మన్ మురళీ మోహన్ ఆధ్వర్యంలో విజేతలను నిర్ణయించారు. 2024లో వచ్చిన సినిమాల్లోని అన్ని కేటగిరీలకు అవార్డులను ప్రకటించగా.. తాజాగా2014 నుంచి 2023 వరకు వచ్చిన సినిమాలకు బెస్ట్ ఫిలిం అవార్డులు ప్రకటించారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఒకే సినిమాకు ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలు అవార్డులు ఇవ్వడం మంచిది కాదన్నారు. రెండు రాష్ట్రాలు ఒకే ఏడాది అవార్డులు ఇవ్వొద్దు. ఎందుకంటే ఒక రాష్ట్రం ఒక సినిమాకు అవార్డు ఇస్తే మరో రాష్ట్రం అదే కేటగిరీలో ఇంకో సినిమాకు అవార్డు ఇస్తే భిన్నాభి ప్రాయాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అందుకే ఒక ఏడాది ఒక రాష్ట్రం ఇస్తే ఇంకో ఏడాది ఇంకో రాష్ట్రం అవార్డు ఇవ్వాలి. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలు ముఖ్యమే. ఎవరు ఎక్కువ కాదు.. ఎవరు తక్కువ కాదు. కాబట్టి రెండు రాష్ట్రాలు ఈ విషయంలో అవగాహనకు రావాలని మురళీ మోహన్ అన్నారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com